


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 16-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 32 పేజీలు : 8 వెల : 1 రూపాయి




## అన్ని విధాల ఆదుకుంటాం

- విపత్తుల కంటే రాజకీయ కుట్రలే ముఖ్యమా!?
- హక్కులు డిమాండ్ చేస్తే.. దాడులు చేస్తున్నారు
- శ్రీకాకుళంలో పరిస్థితులు మెరుగుపర్చాలి
- అధికారులతో టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి: నీరు-ప్రగతి, వ్యవసాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్‌లో అధికారులు, జిల్లాల కలెక్టర్లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడగానే విభజన సమస్యలు చుట్టుముట్టాయన్నారు. అప్పుడు కేంద్రంలో పార్టీ ఒకరకంగా ఇబ్బంది పెట్టింది. తరువాయి 2లో..

ఒక కానిస్టేబుల్ కొడుకు

## సీఎం కాలేడా?



ధవళేశ్వరం: సీఎం పదవి నాకు అలంకారం కాదు.. చంద్రబాబు, లోకేశ్‌లాగా వారసత్వం కాదు.. ప్రతిపక్ష నేత జగన్‌లా తండ్రి సీఎం తరువాయి 7లో..









## సరస్వతిదేవి ఆలయంలో
# సామూహిక అక్షరాభ్యాసాలు



నర్సీపట్నం : పలు దేవాలయాల్లో సోమవారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు మూలా నక్షత్రం సరస్వతి అవతారమును పురస్కరించుకుని సుమారు రెండు వేల మందికి పైబడి వివిధ ప్రాంతాల నుండి పెదబడ్డేపల్లి కోనేరు వద్ద సరస్వతిదేవి ఆలయానికి హాజరు అయ్యారు. దీంతో భక్తులు, చిన్నారులతో కిట కిటలాడింది అక్షర పూజలు కుంకుమ పూజలు సరస్వతి పూజలు విజయదశమి వరకు మూడు రోజుల పాటు జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు సిద్దాంతులు తెలిపారు.

## 40 లక్షల వ్యయంతో
# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కంచరపాలెం : ఉత్తర నియోజకవర్గం పరిది లో 40 లక్షల వ్యయంతో పలు అబివృద్ధి పనులకు సంబందించి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు సోమవారం శంకుస్థాపన చేసారు .

ఈమేరకు జీవీఎంసీ 35 వ వార్డు లో 31 .85 లక్షల వ్యయంతో సి.సి.రోడ్ పనులు, అదేవిదంగా జీవీఎంసీ 37 వ వార్డు పరిది 8.4 లక్షల వ్యయంతో బాక్స్ కల్వర్ట్ పనులకు శంకుస్థాపన చేసారు . పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని గుతే దారునికి సూచించారు .

నియోజక వర్గం పరిది లో ఎటువంటి అబివృద్ధి పనులు చేపట్టాల్సి ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని స్థానిక ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఈ .ఈ నర్సింహరావు, వర్క్స ఎ.ఈ లు అప్పరావు, వెంకటలక్ష్మి, బీజేపీ వార్డు అద్యక్షులు కొప్పుల బద్రినాధ్ , అరుణ్ వార్డు కార్యదర్శులు శ్రీనివాస్ , సురేష్ , బీజేపీ నగర తోపుడు బళ్ళ కన్వీనర్ కనక మహలక్ష్మి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# దానం చేయడంలోనే ఆనందం ఉంది
## ఉత్తర నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షడు కె గోపాల్‌రెడ్డి



విశాఖపట్నం : దానం చేయడం లోనే ఆనందం ఉందని నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షడు కె గోపాల్‌రెడ్డి అన్నారు. తాటిచెట్లపాలెం, రైల్వే న్యూకాలనీ దేవత పరదేశమ్మ ఆలయం వద్ద దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం సరస్వతిదేవి అలంకరణ సందర్భంగా సామూహిక అక్షరాభ్యసాలు చేసిన చిన్నారులకు గోపాల్‌రెడ్డి పలకలు, బలపాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్రతి ప్రాంతంలో దైవారాదనలు చేస్తూ అందులో భాగంగా పలుదానాలు జరగడం సంతోషంగా ఉందని అన్నారు. సేవాకార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేశామని, దానం చేయడంలోనే ఆనందం ఉందని అన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో ఆధ్యాత్మిక చింతన ఎంతైన అవసరమని, దాని ద్వారానే మానసి ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగిఉంటే జీవితానికి సార్థక ఏర్పడు తుందన్నారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నూనెల పోలారావు, గౌరవ అధ్య క్షుడు ఎస్ తాతాజీ, కార్యదర్శి వానపల్లి నూక రాజు, కోశాధికారి అప్పారావు, తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదరణ పరికరాలకు
# దరఖాస్తుల ఆహ్వానం

రావికమతం : ఆదరణ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు వృత్తి పరికరాలు ఎంపిక చేసుకోలేదని, అటువంటి వారు తక్షణమే మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపిడిఒ జయప్రకాశరావు సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అర్హులైన వారు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వారి కుల వృత్తులకు సంబంధించి అవసరమైన పరికరాలను ఎంపిక చేసుకోలేదన్నారు. అటువంటి వారికి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా స్టాల్ ఏర్పాటు చేశామని తెలిపారు. తక్షణమే సిబ్బందిని సంప్రదించి, అవసరమైన పరికరాలు ఎంపిక చేసుకోవాలని ఆయన కోరారు.

## గిరిజన సంక్షేమ పాఠశాలలో
# మరమ్మత్తులు పూర్తి చేయాలి

కొయ్యూరు : చిట్టెంపాడు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మరమ్మత్తు పనులను పూర్తి చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీని మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో మురుగుదొడ్లు, వంట షెడ్లు నిర్మాణం చేశారు. విద్యార్థులు స్నానం చేసేందుకు కొళాయిలను ఏర్పాటు చేశ్యాఋ. వీటికి కనెక్షన్లు ఇవ్వకపోవడంతో నీరురావడం లేదు. ఓ భవనంలో పాడైన గచ్చును బాగు చేయలేదు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు దసరా సెలవులు ముగిసేలోగా మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

# జోనల్ కమిషనర్ కు వినతి పత్రం



భీమునిపట్నం : భీమిలి జోనల్ కార్యాలయంలో భీమిలి డివిజన్ టి.డి.పి.అద్యక్షులు గంటా.నూకరాజు ఆద్వర్యంలో జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ కు భీమిలి జోన్ 27 వార్డ్ సంగివలస లో ఉన్న జి,వి,ఎం,సి.స్థలానికి రక్షణ గోడ నిర్మించాలని,అలాగే రాయిప్పాలెం స్కూల్ భవనం నిర్మించాలని, నూకాలమ్మ గుడి వద్ద వున్న కమ్యూనిటీ హల్ కు కరెంట్ మరియు ఫ్యాన్ లు వేయాలని, వార్డులలో కాలువలు, కమ్యూనీటి హాలు త్వరగా నిర్మించాలని అలగే పలు అంశాలతో వినతి పత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో కనకల అప్పలనాయుడు,సూర్యనారయణ,రమణ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో కొండచిలువ



భీమునిపట్నం: స్థానిక సుబాష్ వీధి లో ఒక ఇంటి పెరడులో మొక్కల లో సుమారు ఎనిమిది అడుగుల కొండ చిలువను స్నేక్ సేవేర్ రొక్కం కిరణ్ కుమార్ పట్టుకొన్నారు. సోమవారం ఉదయం పది గంటలకు ఇంటి వెనుక బాగం లో మొక్కల లో ఉండం గమనించిన ఇంటి సభ్యులు లోపలికి రాకుండా స్థానికుల సహయంతో వలవేస్తె అందులో చిక్కు కొని వుండి పోయింది. వెంటే నే గాజువాక చెందిన స్నేక్ సేవర్ రొక్కం కిరణ్ కుమార్ తెలిపారు.ఆయన తన సొసైటీ సభ్యులతో వచ్చి వల లోనుంచి తీసి ,దాని శరీరం పై గాయాలకు మందు రాసి సపర్యాలు చేసారు. ఈ సందర్భముగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ దానిని తీసుకొని వెళ్లి రెండు రోజులు చూసి జూ అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ఇకమీదట పాములు గాని కొండ చిలువలు గాని కనపడితే వాటిని చంప కుండా మాకు సమాచారం ఇస్తే వచ్చి దానిని తీసుకొని వెళతామని వాటిని చంప వద్దని ఆయన తెలిపారు

# ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు
## విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు



విజయనగరం : స్థానిక పోలీసుకార్యాలయంలో సోమవారం అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు గ్రీవెన్స్ సెల్ నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 18 మంది ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆదేశాలు జారీ చేశారు. విజయనగరం పట్టణానికి చెందిన భాగ్యలక్ష్మి ఫిర్యాదు చేస్తూ తన భర్త అశోక్ తనను, తన కుమార్తెను పట్టించుకోవడం లేదని, వేరే ఆమెను వివాహం చేసుకొని అమెరికాలో హాయిగా జీవిస్తున్నాడని,తనని అదనపు కట్నం కోసం వేధింపులుకు గురి చేస్తున్నాడని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అదనపు ఎస్పీ అశోక్‌పై కోర్టువారు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారంటు అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా డిసిఆర్‌బి ఎస్‌ఐను ఆదేశించారు.పార్వతీపురం మండలం గులిపల్లికి చెందిన తిరుమలరావు అదనపు ఎస్పీగార్కి పిర్యాదు చేస్తూ తన తల్లిదండ్రులకు చెందిన ఇంటిలోకి తన భార్య రానివ్వడం లేదని, వారి బాగోగులు సక్రమంగా చూచినప్పటికి తనను పట్టించుకోవడం లేదని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అదనపు ఎస్పీ ఇరు వర్గాల వారిని పిలిపించి, కౌన్సిలింగు నిర్వహించాలని, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా పార్వతీపురం సిఐనుఆదేశించారు.విజయనగరం పట్టణానికి చెందిన నాగమణి అదనపు ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తనకు శ్రీకాకుళంకు చెందిన దాసుతో వివాహం అయ్యిందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని, తన భర్త గత ఏడు సం॥లుగా అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అదనపుఎస్పీ ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా మహిళా పిఎస్ డిఎస్పీని ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన వెంకట అప్పయ్య అదనపు ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తాను 2016లో మతాంతర వివాహం చేసుకున్నానని, అప్పటి నుండి తన భార్య హిందూ సాంప్రదాయ బద్దంగా ఉంటున్నారని,ఇటీవల నా భార్య బంధువులు తన ఇంటికి వచ్చి, తన భార్యను వారితో పాటు తీసుకొని వెళ్ళిపోయినారని, నాభార్యను కాపురానికి పంపకుండా, విడాకులు కోసం నాపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అదనపు ఎస్పీ ఇరు కుటుంబాలకు కౌన్సిలింగు నిర్వహించి, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా మహిళా పిఎస్ డిఎస్పీని ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన నవీన్ కుమార్ తోటపాలెంకు చెందిన ఒక వ్యక్తి నుండి రూ॥9/- ల వడ్డీకి రూ॥ 1.80 లక్షలు అప్పుగా తీసుకున్నట్లు, ఇప్పటికే రూ॥ 5.50 లక్షలు చెల్లించినప్పటికి, ఇంకా బాకీ ఉన్నట్లు, తన షాపు వద్దకు వచ్చి గొడవ పెడుతున్నట్లు, అప్పుగా డబ్బులు తీసుకున్నపుడే సదరు వ్యక్తి ఖాళీ చెక్‌లును, ఖాళీ ప్రాంశరీ నోటు తీసుకున్నట్లుగా తెలిపి, న్యాయం చేయాల్సిందిగా కోరారు. అదనపు ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ గారి కార్యాలయానికి వెంటనే నివేదించాలని అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు పోలీసు అధికారులను ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

# అన్ని విధాల ఆదుకుంటాం

ఇప్పుడు కేంద్రంలో పార్టీ మరోరకంగా ఇబ్బంది పెడుతోంది. ఒకవైపు విభజన కష్టాలు, మరోవైపు ప్రకృతి విపత్తులు చుట్టుముట్టాయి. పట్టుదలతో కసిగా పనిచేసి అధిగమిస్తున్నామని సమావేశంలో సీఎం అన్నారు. ప్రకృతిని హ్యాండిల్ చేయగలుగుతున్నాం, కాని పొలిటికల్‌గా హ్యాండిల్ చేయలేక పోతున్నామని ఉద్వేగంగా అన్నారు. ఆరోజు ఒక జాతీయ పార్టీ అన్యాయం చేస్తే, ఈ రోజు మరో పార్టీ సహాయ నిరాకరణతో అన్యాయం చేస్తోందన్నారు. మన హక్కులు డిమాండ్ చేస్తే, దాడులు చేసే పరిస్థితి ఉంది. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికాదు. ఐటి దాడులు చేయడం ద్వారా బెదిరిస్తున్నారు. అభివృద్ధిలో పోటిబడాలి తప్ప వెనుకంజ వేయరాదన్నారు. సమస్యల పరిష్కారంలో పోటిబడాలి. అంతేతప్ప కక్ష సాధింపు వైఖరి సరికాదని వక్కాణించారు. న్యాయం, ధర్మం, మంచి పనులే శాశ్వతంగా ఉంటాయన్నారు. సాంకేతికత అభివృద్ధితోనే విపత్తులను అధిగమిస్తున్నాం. దివిసీమ, తూర్పుగోదావరి తుపాన్లలో ప్రాణనష్టం అత్యధికం. హుద్ హుద్, టిట్లి తుపాన్లలో ప్రాణ నష్టం తగ్గించగలిగాం. టిట్లి తుపాన్ ఎక్కడ, ఎప్పుడు తీరాన్ని దాటుతుందో ఖచ్చితంగా అంచనా వేశామన్నారు. సాంకేతికను ఉపయోగించి ముందుగా నష్టాన్ని అంచనా వేయగలిగాం. మన అంచనాలు 100% వాస్తవం అయ్యాయి. తుపాన్ తరువాత పరిస్థితిని మదింపు చేయడమే అతి కీలకం. పరిజ్ఞానం, ముందస్తు జాగ్రత్తలు, చిత్తశుద్ధి అత్యంత ప్రధానమన్నారు. సంక్షోభాల్లో గందరగోళ పడరాదు. ఎప్పుడేమి చేయాలనే స్పష్టత ఉండాలి. అధిగమించే సామర్థ్యం పెంచుకోవాలి. ప్రతిఒక్కరిలో నాయకత్వం పెంపొందాలన్నారు. జీతాల కోసం మనం పనిచేయడంలేదు. సమాజ సేవ కోసం అధికారులు పనిచేస్తున్నారనే భావన ప్రజల్లో రావాలి. చేసే పని మనకు ఉపయోగ పడటమే కాదు. భావి తరాల కోసం ఉపయోగపడాలని అధికారులకు సూచించారు. సాధారణ పరిస్థితి చేరేదాకా విశ్రమించరాదు. అందరూ అవిశ్రాంతంగా పనిచేయాలి. బాధిత ప్రజలకు అండగా ఉండాలి. వంశధార ఎడమ కాలువ గండ్లు పూడ్చే పనులు సాయంత్రానికల్లా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెరువుల కట్టల పటిష్టం పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. నష్టపోయిన రైతులు పంట బీమా అడుగుతున్నారు. బీమా కంపెనీలతో తక్షణమే చర్చించాలి. పంట బీమా ప్రయోజనం బాధిత రైతాంగానికి అందించాలని అన్నారు. ఇప్పటికి 35 వేల హెక్టార్లలో ఎన్యూమరేషన్ పూర్తిచేశారు. మిగిలిన లక్ష హెక్టార్లలో పంటనష్టం అంచనా వెంటనే పూర్తి చేయాలి. అదనపు సిబ్బందిని, అధికారులను రప్పించుకోవాలి. పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేయాసి పరిస్థితిని చక్కదిద్దాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలి. డెబ్రీస్ తొలగింపు చర్యలు ముమ్మరం చేయాలి. నేను వచ్చేసరికల్లా పరిస్థితులు పూర్తిగా మెరుగుపర్చాలని సమావేశంలో అధికారులను ఆదేశించారు.

# భిన్నాభిప్రాయాలను సహించడం లేదు
## ప్రశ్నిస్తే కేసులు పెట్టడం లేదా చంపుతున్నారు
### హైకోర్టు న్యాయవాది, ఎపిసిఎల్ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ కుమార్

విశాఖపట్నం : దేశంలో ఇటీవల అనేక చోట్ల మానవ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని హైకోర్టు న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ కుమార్ అన్నారు. ప్రశ్నించినా లేదా తమ భావాన్ని వ్యక్త పరిచినా ప్రభుత్వంలో ఉన్న వారు, అధికార పార్టీకి చెందిన వారు చంపడమో లేదా కేసులు పెట్టి వేదించడమో చేస్తున్నారన్నారు. ఆదివారం విశాఖ నగరంలోని పౌర గ్రంథాలయంలో 'ప్రజాస్వామ్యం-పౌరహక్కులు' అనే అంశంపై చర్చా గోష్టిలో పాల్గన్న ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. సమాజంలో పలువురు రచయితలు, కవులు, కళాకారులు భిన్నాభిప్రాయాలను వ్యక్త పరిచినా దాడులు జరుగుతున్నాయన్నారు. కర్నాటకలో దబోల్కర్, పన్సారే, గౌరీ లంకేష్ వంటి కవులు, రచయితలను వరుసగా హత్యలు చేశారన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా కేసులు పెడుతున్నారన్నారు. భీమా కోరెగావ్ ఘటన చిన్నదైనా సుప్రీంకోర్టు స్థాయిలో జోక్యం చేసుకుంటే తప్ప బాధితులకు న్యాయం జరగలేదన్నారు. జనవరిలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి సెప్టెంబరులో అరెస్టులు చేయడమంటే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతున్నారన్న అక్కసుతోనే అక్కడి సామాజిక, సంస్కర్తలపై ఏ ఆధారాలు లేక చివరకు ప్రధాని హత్యకు కుట్రలు చేశారంటూ అరెస్టులు చేశారన్నారు. సుప్రీంకోర్టు చెప్పడం వల్లనే గృహ నిర్బంధానికి పరిమితం చేశారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 లో పౌర హక్కులైన భావ వ్యక్తీకరణ, వృత్తి, ఆస్తి హక్కు వంటి వాటిని ప్రభుత్వాలే కాలరాస్తున్నాయన్నారు. మూడనమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పదాన్ని చెప్పినా సహించడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం షెడ్యూల్ ఏరియాలోని గిరిజనుల భూములను వారి సమ్మతి లేకుండానే తీసుకుంటున్నారని, గిరిజనేతురులకు పరిహారం అందిస్తున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లు ఆదేశాలు అమలు కావడం లేదన్నారు. కేంద్ర మానవ హక్కుల కమిషన్ సభ్యులే ఇదే విషయమై తమ ఆదేశాలు అమలయ్యేలా అధికారాలు కట్టబెట్టాలని సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారన్నారు. న్యాయవ్యవస్థను పరిరక్షించేందుకు అవసరమైన న్యాయమూర్తులను తగినంత మందిని నియమించక కోట్లాది కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. మొత్తంగా దేశంలో హక్కులు అమలు కావడం లేదని, న్యాయం దొరకడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎపి సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది, ఎపిసిఎల్ఎ విశాఖ కన్వీనర్ పూర్ణిమ, రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేశ్వరరావు, వినియోగదారుల ఫోరం విశాఖ జిల్లా కన్వీనర్ పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు చర్యలు

రోలుగుంట : కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ మేరకు ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని బుచ్చెంపేట పిహెచ్‌సి వైద్యాధికారి కుసుమ మౌనిక తెలిపారు.

సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఆసుపత్రికి వస్తే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తామని చెప్పారు.

లక్షణాలు ఉన్నవారిని గుర్తించి ఆరు నెలల పాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో రోజూ 60కి పైగా ఓపి నమోదవుతుందన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ

నర్సీపట్నం : అబ్దుల్‌కలాం 87వ జయంతి సందర్భంగా నర్సీపట్నం ఏబిఎం విద్యాసంస్థల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంటెంట్ సుధాశారదా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.సత్యనారాయణ, ఎన్.రామకృష్ణ, పైల సత్యనారాయణ, ఎవి.రమణాచారి, హెడ్ స్టాఫ్‌నర్సు రత్నకుమారి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కేసీఆర్ వాళ్లకు కట్టుబానిస : జైపాల్ రెడ్డి

హైదరాబాద్: ప్రాజెక్టుల పేరిట ప్రజాధనాన్ని దోచిపెడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గుత్తేదారులకు కట్టుబానిసగా మారారని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ నిధులన్నీ మెగా, నవయుగ సంస్థలకే దోచిపెడుతున్నారని ఆక్షేపించారు. కేవలం ఒక్క కాళేశ్వరంలోనే మెగా కంపెనీకి రూ.27,407 కోట్ల పనులు, సాగునీటి రంగంలో నవయుగకు రూ.17వేల కోట్ల పనులు అప్పజెప్పారన్నారు. ఈ రెండు సంస్థలకు కలిపి మొత్తం రూ.77వేల కోట్ల పనులు కట్టబెట్టారని ఆరోపించారు. మెగా కంపెనీ తెలంగాణ పాలిట ఈస్టిండియా కంపెనీగా మారిందన్నారు. అధికార పార్టీ మెగా సంస్థ చేతిలో కీలుబొమ్మగా మారిందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. గుత్తేదారుల కోసమే ప్రాజెక్టుల అంచనా వ్యయాన్ని పదే పదే పెంచారని మండిపడ్డారు. తాను చెప్పిన లెక్కలు తప్పని నిరూపించాలని కేసీఆర్‌కు జైపాల్‌రెడ్డి సవాల్విసిరారు. కాంగ్రెస్ నేతలు ప్రాజెక్టులు ఆపుతున్నారనేది అవాస్తవమన్నారు. తాము అధికారంలోకి వస్తే తెరాస లంచగొండితనం, అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేస్తామని జైపాల్ రెడ్డి స్పష్టంచేశారు.

# ఎప్పటికీ గురుస్థానం పెద్దాయనదే

- నా రాజకీయ ఎదుగుదలకు కీ.శే. ఎంవివిఎస్ మూర్తి మార్గదర్శకుడు
- కీ.శే. ఎంవివిఎస్ మూర్తి చిత్రపటానికి ఘన నివాళి
- రాష్ట్ర గొర్రెల, మేకల, ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు





విశాఖ సిటీ : నా రాజకీయ ఎదుగుదలలో అన్ని విధాలా సహాయ సహకారాలందజేస్తూ ప్రతీ నిత్యం నేనున్నానంటూ భుజంతట్టి ప్రోత్సహించిన నా గురువు కీ.కే. ఎంవివిఎస్ మూర్తి ఎప్పటికీ చిరస్మరణీయుడేనని, నా జీవితానికి గురుస్థానం పెద్దాయనదేనని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు తెలియజేశారు. గ్రేటర్ విశాఖ 37వ వార్డు పరిధిలో ఇందిరానగర్ 3 గ్రామంలోగల వార్డు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీ మీటింగ్ జరిగినది. ఈ కార్యక్రమములో ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అమెరికాలో కారు ప్రమాదంలో దుర్మరణం చెందిన కీర్తిశేషులు, గౌరవనీయులు డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి , ఎమ్మెల్సీ (ఆంధ్రప్రదేశ్, మాజీ పార్లమెంట్ సభ్యుడు ) సంతాప సభ జరిగినది.

ఈ కార్యక్రమంలో ముందుగా 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు కీ.శే. ఎంవివిఎస్ మూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో శ్రమించి, క్రమశిక్షణతో, అత్యున్నత స్థాయికి ఎదిగిన మహోన్నతవ్యక్తి కీ.శే. ఎంవివిఎస్ మూర్తి , పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాలలోకి వచ్చిన వ్యక్తి , విశాఖ అభివృద్ధిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి, ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో గీతం విద్యా సంస్థను స్థాపించి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన మహానుభావుడు ఆయన అని ,ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జిమ్సర్ మరియు ఎం.వి.పి ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్షల మంది పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఈ రోజు ఆయన మన మధ్య లేక పోవడం ఉత్తరాంధ్ర జిల్లాకే పెద్ద దిక్కును కోల్పోయిందని అని అన్నారు . అనంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థం అయ్యేలా తెలియజేయాలి అని కార్యకర్తలకు తెలియజేసారు.

వార్డులో ఉన్న సానిటరీ, విద్యుత్, మంచినీటి, మరియు డెంగ్యూ, మలేరియా సమస్యలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవాల నారాయణ స్వామి, వార్డు తెలుగు దేశం పార్టీ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు .



## రామక్రిష్ణా రైతుబజార్ పనులు వేగవంతం చేయండి

### జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: రామక్రిష్ణా రైతుబజార్ పనులు వేగవంతం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన భూపేష్‌నగర్ 29వ వార్డు, కాన్వెంట్ జంక్షన్ స్యూవరేజ్ పంపింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. కాన్వెంట్ జంక్షన్‌నుండి రామక్రిష్ణా రైతుబజార్ వరకు రోడ్డు మార్జిన్‌ను చదును చేసి, సుందరీకరించడం, పిల్లలకు ప్లే ఎక్విప్‌మెంట్, పెద్దలు విశ్రాంతి తీసుకోడానికి బళ్ళలు వేయడానికి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.

రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం రామక్రిష్ణా రైతుబజార్ పనులను పరిశీలించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏసిపి సత్యనారాయణ, డి.ఇ రమేష్, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ గణిత శాస్త్రవేత్తల సేవలు ప్రపంచానికే ఆదర్శం

### ఆచార్య చందు సుబ్బారావు



ఆంధ్రవిశ్వకళాపరిషత్: భారతీయ గణిత శాస్త్రవేత్తల సేవలు ప్రపంచానికే ఆదర్శమని ఏయూ విశ్రాంత ఆచార్యులు, రచితయ, సాహితీ వేత్త ఆచార్య చందు సుబ్బారావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో డాక్టర్ చింతపల్లి డేవిడ్ రాజు తీర్చిదిద్దిన గణితాంజలి చిత్రమాలిక ద్వితీయ సంచికను ఆయన ఆవిష్కరించారు. ముందుగా భారత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఆచార్య చందు సుబ్బారావు శూన్య విలువ సున్నాను ఆవిష్కరించిన భారతీయ గణిత శాస్త్రవేత్త ఆర్యభట్ట ప్రపంచ గణిత శాస్త్రవేత్తలను ఆశ్యర్యచకితులను చేసారన్నారు. దీనిని మరింత అభివృద్ధి దిశగా శ్రీనివాస రామానుజన్ పనిచేసారని గుర్తుచేశారు. ప్రపంప ప్రఖ్యాత శాస్త్రవేత్తలుగా నిలచిన ఐన్‌స్టీన్, న్యూట్ సిద్దాంతాలకు గణితం ఆధారంగా నిలచిందన్నారు.

చిత్రమాలికను రూపొందించిన డాక్టర్ చింతపల్లి డేవిడ్ రాజు మాట్లాడుతూ తాను గణిత శాస్త్రాన్ని పాఠశాల విద్యార్థులకు సైతం సులభంగా ఆసక్తిరేపుతూ అభ్యశించే విధంగా పాటు పడతానని తెలిపారు. గణిత శాస్త్రంమీద భారతీయ సినిమాను రూపొందించడం తన లక్ష్యమని చెప్పారు.

సభాధ్యక్షుడు ఆచార్య పి.బాబి వర్ధన్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాన వ్యాప్తికి కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు నిలుస్తాయన్నారు. అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే విధంగా డేవిడ్ రాజు చేసిన ప్రయత్నం నిలుస్తుందన్నారు.

జర్నలిజం బిఓఎస్ చైర్మన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ ప్రముఖ గణిత శాస్త్రవేత్తగా పేరుగాంచిన పైథాగరస్ 12 ఏళ్లు గణితాన్ని అభ్యశించారన్నారు. గణితం కష్టతరమైన అంశం కాదని, గణితం సులభంగా నేర్చుకోవడం సాధ్యపడుతుందన్నారు.

మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం, ఉప సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, డాక్టర్ పి.శ్రీనివాస్‌లు ప్రసంగిచారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగం పోస్ట్ డాక్టరల్ ఫెలో డాక్టర్ జి.కె.డి ప్రసాద్, డాక్టర్ కె.రామ చందర్, డాక్టర్ వేణు సంపత్, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ డేవిడ్ రాజును సత్కరించారు.

## సమ్మె విరమించి విధులకు హాజరయ్యేలా చూడండి

- మున్సిపల్ సమ్మె విరమణపై యూనియన్ ప్రతినిధులతో చర్చ
- ప్రజారోగ్యం దృష్ట్యా సమ్మె విరమించాలి - 279 జి.ఓ జివియంసిలో అమలులో లేదు
- ఉద్యోగభద్రతకు ఢోకా లేదు - ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోవాలి
- జి.ఓ అమలులోనున్న టెండరు పిలిచిన మున్సిపాలిటీలలో వర్కర్లు హాజరు
- అన్ని యూనియన్ల ప్రతినిధులు హాజరు

### జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: సమ్మె విరమించి కార్మికులు విధులకు హాజరయ్యేటట్లు చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. తన ఛాంబర్‌లో ఆదివారం ఆయన మున్సిపల్ యూనియన్ల ప్రతినిధులతో సమ్మె విరమణపై చర్చించారు. ప్రజారోగ్య దృష్ట్యా సమ్మె విరమించాలని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

జివియంసిలో 279 జి.ఓ అమలులో లేదని, ఉద్యోగుల భద్రతకు ఢోకా లేదని పేర్కొన్నారు. అదేవిధంగా 279 జి.ఓ అమలులో ఉన్న, టెండరు పిలిచిన మున్సిపాలిటీలలో వర్కర్లు విధులకు హాజరువుతున్నారని వెల్లడించారు. సి.ఐ.టి.యు ప్రతినిధులు పి.వెంకటరెడ్డి, జి.సుబ్బారావులు జె.ఏ.సి యూనియన్ నిర్ణయానుసారం సమ్మెకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. చర్చలలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, వి.యం.ఎల్.స్టాప్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వి.వామనరావు, గొండు సీతారాంలు మాట్లాడుతూ సమ్మె నోటీసు ఇవ్వనందున సమ్మెతో సంబంధం లేదని తెలిపారు.

వై.యస్.ఆర్.ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు సత్యనారాయణ, హెచ్.యం.యస్ యూనియన్ ప్రతినిధి కె.రమణమూర్తి, బిసి,యస్.సి అండ్ యస్.టి ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు బి.వెంకటనారాయణ, వి.ఎర్రాజీ, పల్లా ఆనంద్, సి.ఐ.టి.యు సభ్యులు రామన్, నూకరాజు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలుతో ప్రతీ పేద కుటుంబానికీ లబ్ధి



విశాఖ సిటీః రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు పథకాన్ని పక్కాగా అమలు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిస్తారని విశాఖ తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ నమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం గడపగడపకూ నవరత్నాలు ప్రచార కార్యక్రమంలో పాల్గొని వంశీకృష్ణ విశేష ప్రచారాన్ని కల్పించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు మహానేత ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని నేటి పాలకులు తుంగలోతొక్కుతూ నిర్వీర్యం చేస్తున్నారని, మళ్లీ ఆరోగ్యశ్రీని మరింత పటిష్టం చేసే దిశగా వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. జగనన్నకు తోడుగా జగన్ రావాలి.. జగన్ కావాలి.. గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమానికి విశేషంగా ప్రచారం కల్పించారు. జగన్ నవరత్నాలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముఖ్యంగా ఈ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిందని, ఇక్కడ అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, వీరందరికీ వైద్యం, మంచినీరు, తదితర మౌలిక వసతుల కల్పించాలని 35వ వార్డులో ఉన్న సింహగిరి కాలనీ, వినాయక నగర్ పరిసర కొండ ప్రాంత వాసులు వంశీకృష్ణను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ప్రతీ ఒక్కరూ లబ్ధిపొందే విధంగా నవరత్నాలు కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని, కొండవాలు ప్రాంత ప్రజల సమస్యలు తీరుస్తామని, మద్యం అమ్మకాలను అరికడతామని చెప్పారు. నగరంలో విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులతో స్థానిక ప్రజలు అనేక ఇక్కట్లకు గురౌతున్నారని, విష జ్వరాల నివారణకు ప్రభుత్వ చర్యలు శూన్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పతివాడ కనకరాజు, నారాయణ, వెంకట లక్ష్మి, మోహన్ రెడ్డి, దుర్గారావు, రఘు, వినోద్, పిట్టా రెడ్డి, నాగేశ్వరరావు, అనంపల్లి ఈశ్వరరావు, పైడీరాజు ఈశ్వరరావు (చిట్టి), కొండమ్మ, ప్రసాద్, సత్యవాణి, కనకల కృష్ణ, బొండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

***దక్షిణ నియోజకవర్గంలో..***

విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని 24వ వార్డు అధ్యక్షుడు నాని ఆధ్వర్యంలో 128, 123, 115 బూత్ ఏరియాలలో జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి గాంధీ బొమ్మ, చిన్నమ్మ వారి వీధి, శివాలయం వీధి, సోల్జర్ పేట ప్రాంతాలలో గడప గడపకూ వెళ్లి కుటుంబంలో ఉన్న ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకుని జగనన్న నవరత్నాలు పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

జగన్ ప్రవేశపెట్టిన 9 సంక్షేమ పథకాలు క్లుప్తంగా చదివి వినిపించి వాటి అమలుతీరుపై వృద్ధులకు, దివ్యాంగులకు, విద్యార్థినీ విద్యార్థులకు, యువతకు, రాబోవు కాలంలో జగన్ సీఎం అయితే ప్రతీ ఒక్కరికీ లబ్ధిచేకూరుతుందని డాక్టర్ పి.వి. రమణ మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జన్ వెస్లీ, మైనారిటీ విభాగం అధ్యక్షుడు షరీఫ్, బోని దేవ, 24వ వార్డు మహిళా ప్రెసిడెంట్ శేషారత్నం, మాజీ ప్రెసిడెంట్ రవి, 26వ వార్డు అధ్యక్షుడు కనకారెడ్డి, ఆది విష్ణు, యాసిన్, బుజ్జి, మరియు అధిక సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.



## జీవీయంసీ 49వ వార్డులో ఘనంగా అన్నసమారాధన



గాజువాక: జీవీయంసీ 49వవార్డు దుర్గానగ్‌లో గణేశ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రుల పూజా మహోత్సవాల సంధర్బంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేకపూజలు, ఘనంగా అన్నసమారాదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ పి.గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కల్గివుండాలని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని, వాటి ఆవశ్యకతను బావి తరాలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిసోమెష్, ఉపాధ్యక్షుడు మజ్జిమాలి నాయుడు, జిల్లా తెదేపా సీనియర్ నాయకులు కాకిగోవిందరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### చురుగ్గా నాతవరం రోడ్డు మరమ్మతు పనులు

నాతవరం : నాతవరం మెయిన్ రోడ్లకు మరమ్మత్తు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ రోడ్డుపై గోతులు పడటంతో వాహనదారులు అవస్థలు పడేవారు. వర్షం పడినప్పుడు పరిస్థితి మరీ దారుణంగా ఉడేది. దీనిపై స్పందించి ఆర్అండ్‌బి అధికారులు గోతులను పూడ్చి పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### దిగజారుడు రాజకీయాలు

ప్రజలకు తాను చేసిందేదో ప్రచారం చేసుకొని తిరుగడం ఉత్తమ రాజకీయ పార్టీ లక్షణం. కానీ ప్రజల గురించి ఆవగింజంత కూడా పట్టించుకోకుండా, ఎన్నికలు రాగానే ఇతర పార్టీలపై దుమ్మెత్తి పోయడం ద్వారా ఓట్లు పొందాలనుకోవడం దిగజారుడు రాజకీయం. కేంద్రంలో అధికారం నెరుపుతున్న జాతీయపార్టీ బీజేపీ కూడా అధికారంలో ఉన్న నాలుగేండ్లూ నాలుగు మంచి పనులు చేయడానికి బదులు బురదజల్లే రాజకీయాలకు పాల్పడటం విచారకరం. బీజేపీ ఇప్పటికే రెండు సభలు నిర్వహించింది. ఒకటి మహబూబ్‌నగర్‌లో అయితే మరొకటి ఇటీవల కరీంనగర్‌లో. ప్రజలకు ఏమి చెప్పాలని ఈ సభలు నిర్వహించారో అర్థం కాని విషయం. కొం చెం అటూఇటుగా అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలు వస్తాయనేది తెలిసిందే. తాము ప్రజల ముం దుకువెళితే, ఏదో ఒకటి చెప్పు కోవలసి వస్తుందనే కనీస స్పృహ కూడా ఆ పార్టీ నాయకత్వాని కి ఉన్నదా అనే ఆశ్చర్యం కలుగుతున్నది. తెలంగాణ కొత్త రాష్ట్రంగా అనేక విభజన సమస్యలు ఎదుర్కొంటున్నది. అరువై ఏండ్లుగా తీవ్ర అణిచివేతకు గురైంది. ఈ నేపథ్యంలో తెలంగాణకు ఏమి చేయాలనేది కేంద్రంలోని అధికార పార్టీకి తెలువదా? ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా కలుసుకొని కూడా కేంద్రానికి విభజన హామీలను, సమస్యలను వివరించారు. అయినా పట్టించుకోలేదు. రాష్ట్రంలో బీజేపీ శాఖ కూడా ఉన్నది. వారుకూడా ఎన్నికల్లో పోటీచేస్తారు. ఈ విష యాలన్నీ తెలిసి కూడా బీజేపీ నాయకత్వం తెలంగాణ గురించి నాలుగేండ్లు అత్యంత బాధ్యతా రహితంగా వ్యవహరించింది. అంతేకాదు, అనేక సందర్భాల్లో ఆంధ్రా పాలకవర్గానికి లోబడి తెలంగాణ వ్యతిరేక వైఖరిని అవలంబించింది. అయినా ఎన్నికలముందు ఏవో కొన్ని సభలు పెట్టి గాయిగాయి చేసి ఓట్లు తెచ్చుకుందామనుకోవడం ప్రజల విజ్ఞత పట్ల అల్పదృష్టిని ప్రదర్శించడమే. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చీరాగానే తెలంగాణకు చేసిన మొదటి అన్యాయం ఏడు మండలాలను ఏపీలో కలుపడం. తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం సంప్రదించాలని, మాటమాత్రంగానైనా చెప్పాలనే ఔచిత్యాన్ని కూడా పాటించలే దు. ఈ ఒక్క చర్య చాలు బీజేపీ పక్షపాతబుద్ధిని తెలుసుకోవడానికి. తెలంగాణపై ప్రేమ ఉంటే ఆ తర్వాత నాలుగేండ్ల కాలంలో మన మండలాలను మనకు అప్పగించవచ్చు. కానీ తెలంగాణ ఎంత కోరినా పట్టించుకోలేదు. ఆ ఏడు మండలాలతో పాటు సీలేరు విద్యుత్ కేంద్రం కూడా తెలంగాణకు లేకుండాపోయింది. ఏపీ నాయకులు తమ సహజ ధోరణిలో తెలంగాణను బాధించడమే పనిగా పెట్టుకున్నారు. విభజన చట్టం ప్రకారం విద్యుత్ ఇవ్వకుండా వేధించారు. హైకోర్టును విభజించకుండా అనేకవిధాల ఇబ్బందులు పెడుతున్నారు. కేంద్రం తన పెద్దరికం ద్వారా ఏపీ ప్రభుత్వానికి చెప్పి తెలంగాణను ఆదుకోవచ్చు. కానీ నాటకాన్ని చూసి వినోదించినట్టుగా కాలక్షేపం చేసింది. కృష్ణా, గోదావరి జలాల పంపకం విషయంలో కూడా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నది. అరువై ఏండ్లలో తెలంగాణకు నీటి కేటాయింపులో ఎంత అన్యాయం జరిగిందో బీజేపీ పెద్దలకు తెలువదా? తెలుసుకోవలసిన అవసరం కేంద్రానికి లేదా? సంస్థల విభజన, ఉద్యోగు ల కేటాయింపులోనూ తెలంగాణ బాధను అర్థం చేసుకున్నామని, ఆదుకుంటామని మాట మాత్రంగానైనా బీజేపీ నాయకులు చెప్పారా? రాష్ట్రంలోని బీజేపీ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి రాష్ట్రాన్ని ఆదుకున్నారా? తెలంగాణకు ఏ మేలూ చేయకుండా ఇప్పుడు ఎవరి ప్రయోజనాల కోసమని పాకులాడుతున్నట్టు? తెలంగాణకు ఏమీ చేయలేకపోయామం టూ అంగీకరించే నిజాయితీ ప్రదర్శించినా బాగుండేది. బీజేపీ ఒకప్పుడు ఒక ఓటు రెండు రాష్ట్రాలంటూ హామీ ఇచ్చి చేసిన మోసం ఉండనే ఉన్నది. విభజన సమయంలో ఏపీ బాధల పట్ల కన్నీరు కార్చారే తప్ప, తెలంగాణ కోసం ఒక్క హామీ కోరలేదు. అరువై ఏండ్లుగా కాంగ్రెస్ నాయకత్వం తెలంగాణ వ్యతిరేక వైఖరినే అనుసరించింది. అనేక సందర్భాల్లో తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న అంశాలను ఆమోదించింది. తెలంగాణ అనుకూల చర్యలను పక్కన పెట్టింది. ఇప్పుడు బీజేపీ కూడా అదే బాటలో నడుస్తున్నది. ఏపీ అనుకూల చర్యలైతే అమలవుతాయి. తెలంగాణ అనుకూల నిర్ణయాలు ఎంతకూ జరుగవు. హైదరాబాద్‌లో ఐటీఐఆర్ ప్రాజెక్టు వస్తే, నాలుగు వేల కోట్ల నిధులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అరువై ఏండ్ల వివక్షకు గురైన సమాజానికి కొంత ఊరట లభిస్తుంది. కానీ యూపీఏ ప్రభుత్వం ఆమోదించిన ఈ ప్రాజెక్టును బీజేపీ చాపకిందకు నెట్టింది. బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మొదలైనవన్నీ పక్కనపెట్టింది.

## ఏ.పి.జే.ఎ.సి ఆధ్వర్యంలో

# ఈనెల 23న ఛలో గుంటూరు



భీమునిపట్నం : ఉద్యోగ, ఉపాధ్యాయ విశ్రాంతి ఉద్యోగులు, కార్మికులు ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఎన్.జీ.ఓ ల మ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక ఎన్.జి.ఓ. అధ్యక్షులు ఎం.ఈశ్వర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కు నూయన ఫెన్షన్ విధానం అమలు చేయడం జరిగిందనని చెప్పారు. ఈ విధానం ద్వారా 2004 నుంచి జాయిన్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మికులకు వారి జీతభత్యాలు నుంచి 10 శాతం ప్రభుత్వ ఫెన్షన్ ఫండ్ నకు జమ చేరడం జరుగుతుందని తెలిపారు. ఈ నిధులు ఇప్పటి వరకు సుమారు కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ గా వెయ్యకోట్లు మొత్తం సుమారు రెండు వేలు కోట్ల ప్రైవేట్ ఫండ్ చేతిలోకి వెలుతున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వ్యాపారం ను విస్తరింపజేయడాన్ని ఈ విధానాన్ని నిరసిస్తూ ఎ.పి.జే.ఎ.సి ఆధ్వర్యంలో ఈనెల 23న చలో (రాజ్ భవన్) గుంటూరు లో సమావేశం ను జయప్రదం చెయాలని జిల్లా వ్యాప్తంగా జిల్లా అద్యక్షులు మరియు జే.ఏ.సి. ఛైర్మన్ కె.ఈశ్వరరావు ,కార్యదర్శి సత్తిబాబు,అమరియు రాష్ట్ర ఉపాద్యక్షులు ఆర్.రవిశంకర్, నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం చలో రాజ్ భవన్ పోస్టల్ ను విడుదల చేసారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు కె.ముత్యాలరావు , కార్యదర్శి వై.నూకరాజు,కోశాధికారి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఐ.గోవిందరావు, కొంకిపూడి. శ్రీనివాసరావు, కాళ్ళ.సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# 200 మందికి హోమియో వైద్య సేవలు


భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు వద్ద కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యం లో నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరం 200 మంది కి ఉచిత పరిక్షలు నిర్వహించన్నట్లు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చెప్పారు. ఈ శిభిరం లో హోమియో వైద్యులు మోహన్ రావు, ప్రసాదరావులు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణి చేశారు . ఇందులో పౌండేషన్ డైరెక్టరులు కలిగొట్ల శ్రీనివాసరావు, కలిగొట్ల. బానోజి రావు, శంకర్, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీ ఛైర్మన్ గొర్లె రామ్మూర్తినాయుడు గుండెపోటుతో మృతి

## శోకసంద్రంలో కొమరవోలు గ్రామం



మృతదేహంను సందర్శిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు



రామ్మూర్తినాయుడు(పైల్ ఫొటో)

రోలుగుంట : జిల్లా మాజీ జెడ్పీ ఛైర్మన్ గొర్లె రామ్మూర్తినాయుడు(65) ఆదివారం అర్ధరాత్రి అకాల మరణం చెందారు. ఆదివారం రాత్రి భోజనం ముగించుకొని పడుకోగా గుండెలో స్వల్పంగా నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు రాత్రి 11 గంటలకు నర్సీపట్నం పెట్ల రామచంద్ర ప్రైవేటు ఆసుపత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. దీంతో స్వగ్రామం కొమరవోలులో విషాదచాయలు అలుముకున్నాయి. దివంగత తండ్రి గొర్లె కృష్ణంనాయుడు పెద్ద కుమారుడిగా రాజకీయాల్లో ఎన్నో పదవులను అలంకరించి అభివృద్ధి బాట చేశారు. 1967-78 కాలంలో గొంప నియోజకవర్గంగా ఉన్నప్పుడు తండ్రి గొర్రె కృష్ణంనాయుడు ఎమ్మెల్యేగా పని చేశారు. పెదబాబుగా రామ్మూర్తినాయుడు పిఏసిఎస్ అధ్యక్షుడుగా రెండు మార్లు పని చేశారు. ఆ సమయంలో వ్యవసాయ రైతులకు ఎన్నో రుణాలను అందించడంతో పాటు పరపతి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. అలాగే గ్రామ సర్పంచ్‌గా ఒకసారి పని చేశారు. అనంతరం అప్పటి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరెడ్డి హయంలో అప్పటి మంత్రి కొణతాల రామకృష్ణ అనుచరుడిగా ఉంటూ 2006లో జెడ్పీటీసీ ఎన్నికల్లో ఆఖండ విజయం సాధించి జిల్లా జెడ్పీ ఛైర్మన్‌గా 2006-2011 వరకు పని చేశారు.

ఆ సమయంలో మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. కోట్లు నిధులను మంజూరు చేసి అభివృద్ధికి బాట వేశారు. అనంతరం తర్వాత రాజకీయ జీవితానికి దూరంగా ఉంటూ గ్రామంలో నివాసం అంటూ జీవనం సాగిస్తున్నారు. రామ్మూర్తి నాయుడుతో పాటు మరో ముగ్గురు సోదరులు ఉన్నారు. ఒక సోదరుడు చెల్లమ్మనాయుడు గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. మరో ఇద్దరు సోదరులు ప్రసాద్, మురళీలు వేర్వేరు వృత్తిలో ఉన్నారు. భార్య ఎస్‌పిటి నారాయణమ్మ, జెడ్పీటీసీ సభ్యులుగా పని చేశారు. ముగ్గురు కుమారులు కిరణ్ పిఏసిఎస్ అధ్యక్షుడుగా పని చేస్తున్నారు.

జగదీష్ వ్యసాయం చేస్తుండగా, చిన్న కుమారుడు వెంకటరమణ స్థానిక రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. కాగా ఆదివారం సాయంత్రం వరకు గ్రామంలోనే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న రామ్మూర్తినాయుడు అకస్మాత్తుగా ఆదివారం రాత్రి మృతి వార్త తెలియడంతో ప్రజలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.

రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావు, మాజీ ఎమ్మెల్యే ముత్యాలపాప, కరణం ధర్మశ్రీ, నర్సీపట్నం మున్సిపల్ వైస్ ఛైర్మన్ సన్యాసిపాత్రుడు, జిల్లా రెవెన్యూ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు ఈర్లె శ్రీరామ్మూర్తి, స్థానిక నాయకులు గండి సింహాద్రి, గుములూరు చంద్రమౌళి, యర్రంశెట్టి రాజారావు, వై.కాంతమ్మ, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గని ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు.

## కవి సమయం

### సమస్యలు


మానవ మస్తిష్కం ఆందోళనలు, ఆవేదనలు
ఆలోచించకపోతే ఏమీ లేదు
ఆలోచిస్తే అన్నీ సమస్యలమయం
రాజకీయ, ఆర్థిక, విద్య, వైద్యరంగాలు
ఏదైతేనేమి అన్ని రంగాలు అస్తవ్యస్తం
నిరాశ నిస్పృహలు, సమస్యల వెతలు
బడా పరిశ్రమల ధాటికి చిన్న పరిశ్రమలు క్లోజ్
ప్రైవేటు పాఠశాలలు మూతబడ్డాయి
ప్రైవేటు, కార్పొరేటు వైద్యాలయాలు
ధనవంతులకు అందుబాటు, బడుగులకు దూరం
ప్రభుత్వ ఆసుపత్రులులో మందులు కొరత
డాక్టర్ల నిర్లక్ష్యం రోగుల ప్రాణాలు హరీ
ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు కేసులు
'మేడే'లు వస్తుంటాయి, పోతుంటాయి
కార్మికులకు రక్షణ కరువైన కార్మిక చట్టాలు
గ్యారంటీలేని కార్మికుల జీవితాలు
ఉపాధి దొరకని వలస కూలీలు
పాలక పార్టీలు కిరాయి కార్యకర్తలుగా మారారు
ఎటుచూసినా పేదల జీవితం అంథకారమే.

... కవితా రచన
తుంపాల శ్రీరామమూర్తి
సెల్ నెం : 9440260280

# పంచాంగం

మాసం : ఆశ్వయుజ; తిథి : సప్తమి ఉ.10.07; పూర్వాషాఢ రా.7.10; రా.తె.వ.3.59ల 5.45 | మంగళవారం 16-10-2018

**మేషం** : పెద్దల ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయరాదు. బ్యాంకు వ్యవహారాలు అనుకూలిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు. **వృషభం:** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. **మిధునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు. **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవు తుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనిం చండి. **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవు తుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి. **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబ ్టటం కష్టమే. **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుక లలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. **మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు.



# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

## సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణ ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుమ్రహ్మణ్వేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.


**కుజదోష నివారణకు** : పార్వతీపరమేశ్వరుల మంగళ ్రమె%న ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవసేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజలందుకునే దె%వం కుమారస్వామి అని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబుతున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలుస్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# మరిడిమాంబ ఉత్సవాల కొరకు సమావేశం

భీమునిపట్నం : నాగవంశీయుల కులదైవం శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ ఈనెల 29,30,31 తేదీలలో జరుగునని పెద్దలు నిశ్చయించారు. ఈ సందర్భంగా భీమిలి కాళ్ళవీధి,అప్పికొండ వీధి,కొంకివీధి, గాడువీధి, నల్లివీధి, కృష్ణాకాలనీకు చెందిన నాగవంశీయుల పెద్దలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నకు అధ్యక్షత వహించిన గాడు అప్పలనాయుడు మాట్లాడుతూ. మూడు రోజులు పాటు ఈ ఉత్సవాలు జరుగు తాయని తోలేళ్ళ ఉత్సవం నాడు వివిధ రకాల నేల వేషములు, బండ్లవేషములు,పులి వేషాలు, కోలాటాలు, మిరుమిట్లు గొలిపే బాణసంచా పెట్టి అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. నాగవంశీయుల భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొవాలనీ కోరారు. ఇంకా ఈ సమావేశంలో నాగవంశీయులు కాళ్ళ నర్సింగరావు,అప్పికొండ సూరిబాబు, గాడు సన్యాసి నాయుడు, కంటుభుక్త ముత్యాల రావు, సంకురుభుక్త జోగారావు,బోని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య వివాహ
పరిచయ వేదిక
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆర్యవైశ్య కులస్థుల వివాహ పరిచయ వేదికలో పాలు పంచుకునే వారు సంప్రదించండి
అక్టోబరు 28, ఆదివారం

రిజిస్ట్రేషన్లకు చివరి తేది : 25-10-18
ఉమియా భవన్ కళ్యాణ మండపం
సుబ్రహ్మణ్య స్వామి గుడి ఎదురుగా
ఎన్.ఎ.డి జంక్షన్, విశాఖపట్నం
98491 03826
80741 93882

DMK ITI (p)
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter (Any group) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

# మహిళా రైతులే పచ్చదనానికి ప్రతీక

## జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ లాలం భవాని



విశాఖపట్నం: మహిళా రైతులే పచ్చదనానికి ప్రతీక అని, వ్యవసాయ రంగంలో రైతుకు పరోక్షంగా వెన్నుదన్నుగా నిలబడి దేశ సంక్షేమానికి వెన్నుముకగా నిలుస్తున్నారని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ లాలం భవాని అన్నారు. సోమవారం ఆంధ్రాయూనివర్శిటీ డా.వైవిఎస్.మూర్తి ఆడిటోరియంలో వ్యవసాయం మరియు అనుబంధ శాఖలు నిర్వహించిన జాతీయ మహిళా రైతు దినోత్సవం-2018 కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికే పరిమితం కాకుండా భర్తకు వ్యవసాయ పనులలో చేదోడుగా ఉంటూ ఆర్ధికంగా పరిపుష్టిని సాధిస్తున్నారన్నారు. కేంద్రప్రభుత్వం మొదటి పంచవర్ష ప్రణాళికలోనే వ్యవసాయ రంగానికి అధిక ప్రాముఖ్యత కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి రంగాలతో పాటు వ్యవసాయానికి కూడా అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. అందులో భాగంగా చంద్రన్న రైతు క్షేత్రాలు, పొలం పిలుస్తుంది, పంట రుణాలు, రైతులకు రుణ అర్హత పత్రాలను అందజేస్తుందని, తక్కువ ఖర్చుతో విత్తన శుద్ధి, ఆధునిక యాంత్రీకరణ పథకం ద్వారా యంత్రాలను సబ్సిడీపై అందిస్తుందన్నారు. సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం ద్వారా వాణిజ్య పంటలు, పూలతోటలు, కొబ్బరి, కూరగాయలు పలు ఫలసాయం అందించే మొక్కలను పెంచడం ద్వారా ఆర్ధికంగా అభివృద్ధిని సాధించవచ్చునన్నారు.

జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా వ్యవసాయం మరియు అనుబంధ శాఖలలో అధిక ఉత్పత్తులను సాధించి లాభాలను గడిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న 12మంది మహిళా రైతులను ఘన సన్మానం చేసి షీల్డ్ మరియు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి ఆదరణకుమార్, అప్పలస్వామి, గోపీకృష్ణ, ఎడి శైలజ, రామ్మోహన్, డిడి రామారావు, వ్యవసాయం మరియు అనుబంధశాఖల అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో మహిళా రైతులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్ చేసిన ఎయిర్ పోర్ట్ పోలీసులు

## నిందితుల నుండి 68 కేజీల గంజాయితో పాటుగా 6 సెల్ ఫోన్‌లు 2400 నగదు స్వాధీనం

## ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



కంచరపాలెం : నగరంలో వివిధ ప్రాంతాలకు గంజాయి తర లిస్తున్న ముఠాను టాస్క్ ఫోర్స్ సిబ్బంది సమాచారం మేరకు ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ సిబ్బంది అరెస్ట్ చేసి రిమాండు కు తరలించారు .ఈమేరకు సోమవారం ఎయిర్ పోర్ట్ జోన్ సి.ఐ మళ్ల శేషు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. ఆగ్రా, ఢిల్లీ, అనంతగిరి ప్రాంతాలకు చెందిన జాఫర్ అలీ ( 26 ), శెట్టి ఉమా మహేశ్వరావు ( 32 ), మహమ్మద్ హుస్సేన్ ( 27 ), కబీర్ ( 22), చాంద్ మహమ్మద్ ( 19 ) అనే ఐదుగురు ముఠా సభ్యులు మర్రి పాలెం రాణా ప్రతాప్ నగర్ లో ఓ ఇల్లును నివాసంగా మార్చుకుని అక్కడ నుండి గంజాయి వ్యాపారం లావాదేవీలు చేస్తున్నట్టు టాస్క్ ఫోర్స్ సిబ్బంది సమాచారం మేరకు అరెస్ట్ చేసి వారిని రిమాండు కు తరలించడం జరిగిందన్నారు . వారి వద్ద నుండి 68 కేజీ ల గంజాయి తో పట్టుగా 6 సెల్ ఫోన్ లు 2400 నగదు స్వాదీనం చెసుకున్నామని తెలిపారు . ఈ సమావేశంలో ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ .ఐ లు సురేష్, నరసింగరాజు ,నాగేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హుద్‌హుద్ బాధితులకు లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయింపు



విశాఖపట్నం: హుద్‌హుద్ తుఫాను వల్ల ఇళ్లు కోల్పోయిన వారికి శాశ్వత గృహాలు కేటాయించడంతో వారిలో ఆనందం వెల్లివిరిసింది. తమ నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్‌రాజుకు, ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటామంటూ తమ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సోమవారం స్థానిక వుడా చిల్డ్రన్ ఎరీనాలో ఉత్తర నియోజక వర్గంలోని లబ్ధిదారులకు లాటరీ ద్వారా 160 గృహాలు కేటాయించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పలు పథకాల కింద రానున్న ఆర్నెళ్లలో సుమారు 50వేల ఇళ్లు పూర్తవు తున్నాయని, అర్హులు అందరికి ప్రభుత్వ గృహాలు మంజూరు చేస్తామని తెలిపారు.

జివియంసి కమిషనర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ నిజమైన పేదల నందరినీ గుర్తించి గృహాలు కేటాయించినందుకు విశాఖ ఉత్తరం నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజుకు అభినందనలు తెలిపారు. గృహ నిర్మాణశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాస్‌తో పాటు లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో టామీ ఫ్లూ ట్యాబ్లెట్స్

- స్వైన్‌ఫ్లూ లక్షణాలు కనిపించిన వెంటనే ఉచితంగా పంపిణీ చేయాలి
- గర్భిణీలకు, 12ఏళ్లలోపు పిల్లలకు కెజిహెచ్‌లో ప్రత్యేక వార్డు
- విమానాశ్రయం, రైల్వేస్టేషన్, బస్టాండ్‌లో స్వైన్‌ఫ్లూ స్కీనింగ్ కేంద్రాలు
- స్వైన్‌ఫ్లూ లక్షణాలు, తీసుకోవల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: స్వైన్‌ఫ్లూ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే టామీఫ్లూ ట్యాబ్లెట్స్ ఉచితంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ టామీఫ్లూ ట్యాబ్లెట్స్ అందుబాటులో వుంచామని, వాటిని సక్రమంగా వినియోగిస్తూ స్వైన్‌ఫ్లూ జ్వరాల వల్ల జిల్లాలో ఎటువంటి మరణాలు సంభవించకుండా చూడాలని వైద్యాధి కారులకు ఆయన సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, కెజిహెచ్ చెస్టు తదితర ప్రభుత్వ ఆసుపత్రులు, నగరంలో పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశమై జిల్లాలో స్వైన్‌ఫ్లూ జ్వరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో స్వైన్‌ఫ్లూ జ్వరాలు వ్యాప్తిచెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యాధికారులు అందరూ అప్రమత్తంగా వుండాలన్నారు. అయితే ఢిల్లీ, బెంగుళూరు, హైదరాబాదు తదితర ప్రాంతాల నుండి విశాఖకు వచ్చే వారి ద్వారా ఈ స్వైన్‌ఫ్లూ జ్వరాలు జిల్లాలో వ్యాప్తి చెందుతున్నట్లు గుర్తించామన్నారు. అటువంటి కేసు లను విమా నాశ్రయం, రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలోనే గుర్తించేందుకు ఆయా కేంద్రా ల్లోనే స్వైన్‌ఫ్లూ స్కీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వైన్‌ఫ్లూ జ్వరాల విషయంలో ఆందోళన చెందాల్సిన పని లేదని జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఆందోళనకర పరిస్థితులు ఏమీ లేవని, అయితే స్వైన్‌ఫ్లూ వ్యాధి లక్షణాల విషయంలో ప్రజలు అవగాహన పెంచుకుని అప్రమత్తంగా వుండాలన్నారు.

**స్వైన్‌ఫ్లూ లక్షణాలు** : జ్వరం తీవ్రంగా రావడం, జలుబుతో ముక్కు కారిపోవడం, గొంతు నొప్పి, దగ్గు, ఒళ్లు నొప్పి, బలహీనం అవ్వడం, గుండెల్లోను, పొత్తి కడుపులోను నొప్పి రావడం, వాంతులు, విరోచనాలు అవ్వడం తదితర లక్షణాలతో పాటు ఊపిరి తీసుకోవడం కష్టంగా వుండడం జరుగుతుంది. ఇటువంటి లక్షణాలతో ఎవరైనా బాధపడుతుంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, నిర్ణీత స్క్రీనింగ్ సెంటర్లలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

స్వైన్‌ఫ్లూ వ్యాధి లక్షణాలను తెలిపే పోస్టర్‌ను కలెక్టర్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.రమేష్, డా.సాంబశివరావు, కెజిహెచ్ స్వైన్‌ఫ్లూ నోడల్ అధికారి డా.ఇందిరా, డా.నాయక్ తదితరులతో పాటు పలు ప్రైవేటు ఆసుపత్రుల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఖలీలుల్లా షరీఫ్‌కు అబ్దుల్ కలాం అవార్డు ప్రధానం



విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఏ.టి.కె. సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎం.డి.ఖలీ లుల్లా షరీఫ్‌కు ఆదివారం హైదరాబాద్ పొట్టిశ్రీరాములు యూనివర్శిటిలో డాక్టర్ అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా వాల్త్ కేర్ ఇంటర్ నేషనల్ సంస్థ (హైదరాబాద్) అబ్దుల్ కలాం అవార్డును అందజేసింది. ఆదివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరి రమాకాంత రెడ్డి,దైవజ్ఞశర్మ చేతుల మీదుగా ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. గతంలో ఖీల్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలకు స్పందించి, మధర్ థెరిసా అవార్డు, ఇంకా అనేక సేవా అవార్డులను అందుకున్నారు. నిత్యం పేదప్రజల సేవలో గడుపుతూ ఆనాధ, వృద్ధఆశ్రమాలను విజయనగరం బాబామెట్టలో నిర్వహిస్తున్నారు. ఈ అవార్డు ప్రధాన సభకు ఆయన అభిమానులు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ చేరుకుని ఆయనను అభినందించారు.

# అనధికార ప్లెక్సీలను తొలగించండి

## టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

విజయనగరం : విజయనగరం పట్టణంలో ఏర్పాటు చేసిన అనధికార ప్లెక్సీలను వెంటనే తొలగించాలని మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం టౌన్‌ప్లానింగ్ అధికారులతో మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ ఆయన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ప్లెక్సీలు ఏర్పాటు చేస్తుంటే టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే మున్సిపాలిటీకి చలానా చెల్లించకుండా ఏర్పాటు చేసిన ప్లెక్సీలను వాటికి సంబంధించిన మెటీరియల్‌ను తొలగించాలని ఆదేశించారు. అలాగే అమ్మవారి పండుగ సందర్భంగా ప్లెక్సీలు విషయంలో గౌరవ మంత్రులు, జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే అమ్మవారి పండుగ నాటికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తున్న రోడ్ల విస్తరణ పనులకు టౌన్‌ప్లానింగ్ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు శోభన్‌బాబు, హరిదాసు, కౌన్సిలర్లు మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, రొంగలి రామారావు, గేదెల ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల ఆందోళనలు అర్ధరహితం

## మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దాడ చంద్రశేఖర్, రొంగలి రామారావు

విజయనగరం : ప్రజలు త్రాగునీటి ఇబ్బందులను పరిష్క రించడానికి చర్యలు తీసుకున్నామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దాడ చంద్రశేఖర్, రొంగలి రామారావు అన్నారు. ప్రజల సమస్యలను రాజకీయం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలు అర్ధరహితమన్నారు. సోమవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 32వ వార్డు కౌన్సిలర్ ముద్దాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 15 రోజుల కాలంలో ముసిడిపల్లి నీటి పథకానికి సంబంధించి ఏడు రోజులు నీరు సరఫరా చేయాల్సి ఉండగా, ఐదు రోజులు నీటిని కొళాయిలు ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు. మిగిలిన రెండు రోజులు వాటర్ ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేసామన్నారు. ప్రజల సమస్యల పట్ల తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులందరూ చిత్తశుద్ధితో వ్యవహరిస్తారన్నారు. పట్టణంలో త్రాగునీరే సరఫరా చేయడం లేదని ప్రతిపక్ష నేతలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా అవాకులుచవాకులు మాట్లాడడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని ప్రతిపక్ష కౌన్సిలర్లుకు సూచించారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు కనీసం అవగాహన లేకుండా విమర్శలు చేయడం దారుణమన్నారు. నీటిపథకం అమలుపై ఎలాంటి చర్చకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. గత 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేసిన ఇసుకదోపిడీయే ఇప్పుడు తలెత్తిన నీటి సమస్యలకు ప్రధాన కారణమన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ముసిడిపల్లి నీటి పథకం వద్ద పుష్కలంగా నీరు పంపింగ్ అయ్యే పరిస్థితులు ఉన్నప్పుడు 10రోజులకు ఒకసారి కొళాయిలు ద్వారా నీరు సరఫరా చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసునన్నారు. కేవలం ముసిడిపల్లి పథకాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా అప్పటి కాంగ్రెస్ నాయకులు వ్యవహరించారని ఆరోపించారు. 24వ వార్డు కౌన్సిలర్ రొంగలి రామారావు మాట్లాడుతూ మంచినీటి సమస్య గురించి మాట్లాడే కనీస అర్హత వైసిపి నాయకులకు లేదన్నారు. గత 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కనీసం ఒక్కతాగునీటి పథకం కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. ముసిడిపల్లి నీటిపథకానికి సంబంధించి అక్కడ ఉన్న రైతులను వైకాపా నాయకులు రెచ్చగొట్టి పట్టణంలో నీటి సమస్యకు కారకులయ్యారని ఆరోపించారు. అలాగే దాసన్నపేట వద్ద నిర్మించతలపెట్టిన రిజర్వాయర్ గురించి కనీస అవగాహన లేకుండా వైకాపా నేతలు విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



భీమునిపట్నం : భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను భీమిలి డివిజన్ టీడీపీ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వున్న ఆయన విగ్రహంకు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్ష,కార్యదర్శులు గంటానూకరాజు,గొలగాని నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గంటానూకరాజు మాట్లాడుతూ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడు, రామేశ్వరంలో జన్మించారని, పేద కుటుంబంలో పుట్టినను చదువు మీద ప్రేమతో ఒకపక్క తల్లిదండ్రులు కు సహాయం చేస్తూ మరొకపక్క ఉన్నత చదువులు చదివి నట్లు చెప్పారు. శాస్త్రవేత్త కావాలనే బలమైన కోరిక ఆయన్ను శాస్త్రవేత్త గా మార్చినట్టు తెలిపారు. అబ్దుల్ కలాం రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చారని, పిల్లలకు ఎంతో ఇతబోధ చేశారని కొనియాడుతూ... కలామ్ బౌతికంగా మనమధ్య లేకపోయినా ఆయన ఈ దేశం కోసం చేసిన సేవ ప్రతి భారతీయుడు గుండెల్లో ఉంటారని గంటా నూకరాజు తెలిపారు . ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు,కనకల అప్పలనాయుడు, పెంటపల్లి యోగీశ్వర్రావు,గిడుతూరి శ్రీనివాసరావు,మారోజు సంజీవ్ కుమార్, గాడు సన్యాసి నాయుడు, కంచెర్ల కామేష్,దాసరి వెంకటేష్,గూడపు రాజు, సత్తరపు శివ, కృష్ణారావు మాస్టర్,భాగం గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వై.ఎస్. ఆర్ విద్యార్థి విభాగం ఆద్వర్యం లో భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో 17వ వార్డ్ యూత్ అధ్యక్షుడు ఎల్. సంతోష్ ,బి.సురేష్ , సంతోష్ , జి. అర్జున్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 22న సత్యదేవుని హుండీల లెక్కింపు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ది.22-10-2018 తేదీ న ఉదయం 7-30 ని.లకు తెరుచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు నిర్ణయించడమైనది.కావున భక్తులకు,గ్రామస్థులకు తెలియ జేయడమైనది.

### శ్రీ విద్యా సరస్వతీ దేవీ అలంకారములో అమ్మవారు



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో దేవస్థానం ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా సోమవారం దుర్గమ్మవారు శ్రీ విద్యా సరస్వతీ దేవీ అలంకారములో భక్తులకు దర్శనము ఇచ్చారు.అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు అమ్మవారిని దర్శించుకొన్నారు.

అమ్మవారి ఆలయంలో సాయంత్రం విద్యార్థులచే సరస్వతీ పూజ నిర్వహించారు.అమ్మవారి ఆలయంలో వైదిక కార్యక్రమాలను దేవస్థానం పిర్వో తులా.రాముడు పర్యవేక్షిస్తున్నారు.

## శివసదన్ కాటేజీ నిర్మాణానికి రూ.10లక్షలు విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో దాతల విరాళాలతో నిర్మించబోయే శివసదన్ కాటేజీ నిర్మాణానికి గుంటూరు జిల్లా వింజనంపాడు గ్రామానికి చెందిన ఇదురు. సత్యనారాయణ గారు రూ.10,00,000/- విరాళమును దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్రకు అందజేశారు.ఈ సందర్భంగా దాతను ఈవో జితేంద్ర అభినందించారు.

## సరస్వతి దేవిగా శ్రీవాసవికణ్యాకాపరమేశ్వరి మాత



అమలాపురం : దేవినవరాత్రులో బాగంగా సోమవారం స్థానిక శ్రీవాసవి కణ్యాకాపరమేశ్వరి దేవి సరస్వతీ దేవి అంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు సామూహిక కుంకుమార్చల తో పాటు, లలితా పారాయణం, జరిగింది. ఈ కార్యక్రమాల్లో మహిళలలు, విద్యార్థిని, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గోన్నారు. సరస్వతి దేవి అలంకారంఉన్న వాసవీమాతకు వాసవీక్లబ్ ఆద్వర్యంలో పెన్‌లతో పూజలునిర్వ హించారు.అనంతరం విద్యార్థులకు పెన్‌లను పంఫిణీచేసారు.ఈకార్యక్రమంలో పాల్గోన్న భక్తులకు శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ వైశ్య సంఘం అధ్యక్షులు యండూరి నాగేశ్వరావు,కార్యదర్శి నంబూరి మూర్తి,కోశాధికారి వరద సూరిబాబు, ఉత్సవకమిటి చైర్మన్ యండూరి వెంకటరామయ్య, కార్యవర్గసభ్యులు అప్పన వీరన్న,శ్రీఖాకోళపు వీరబాబు, కాళ్ళకూరి బుజ్జి,తదితరలు సేవలు అందించారు.

## ట్రాఫిక్ నియంత్రణపై నిఘా

పెద్దాపురంః దసరా ఉత్సవాల ప్రారంభమైన నేపథ్యంలో పెద్దాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రతరమైనది. ఒకవైపు రోడ్డు విస్తరణ జరుగుతున్నందున, ప్రధాన రహదారి వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దానివలన మెయిన్ రోడ్డు నుండి వాహనాలు, బస్సులు రాకపోకలు సాగించడంలో మెయిన్ రోడ్డు కిక్కిరిసిపోయి, ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. పరిసర గ్రామాల ప్రజలు రాకతో రోడ్డు కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా పెద్దాపురం సిఐ యువకుమార్, ఎస్.ఐ. కృష్ణభగవాన్‌లు ప్రతి రోజు మెయిన్ రోడ్డులోగల మునిసిపల్ సెంటర్ ఆంజనేయ స్వామి గుడిసెంటర్, వేముల వారి సెంటర్, వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. వాహనాలను నిలపడానికి స్థలం ఏర్పాటు చేసి, రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రజలకు సహకరిస్తున్నారు. పోలీసుల నిఘాపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పరిశ్రమలకు రాయితీలు కల్పించాలి కార్మికుల డిమాండ్

యానాం : కార్మికుల సంక్షేమానికి పరిశ్రమల మనుగడ కోసం ప్రభుత్వం సబ్సిడీ రాయితీలు కల్పించాలని యానాం రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తిరుకూటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. యానాంలో పరిశ్రమలకు ప్రభుత్వం సబ్సిడీ రాయితీలు ఇవ్వకపోవడం వలన పరిశ్రమలు మూతపడుతున్నాయన్నారు. తద్వారా కార్మికులు ఉపాధి కోల్పోయి ఉపాధి కొరకు సుదీర ప్రాంతాలకు తరలిపోయే పరిస్థితులు కల్పిస్తున్నాయన్నారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం అనేక రాయితీలు కల్పించేవని, నేడు ఆ పరిస్థితులు లేవన్నారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అనేక రాయితీలు కల్పిస్తుంటే యానాంలో ఈ పరిస్థితులు కనిపించడం లేదన్నారు.

ప్రస్తుతమున్న పరిస్థితుల వలన కార్మికులు వీధిన పడుతున్నారన్నారు. ఈ పరిస్థితిపై పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణసామి పరిశ్రమల మనుగడకు సబ్సిడీ రాయితీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిధులు కేటాయించకపోతే ప్రతీ నెలలో ఒక రోజు కార్మికులతో పరిపాలనాధి కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



అనకాపల్లి ....పట్టణంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అబ్దుల్ కలాం సేవా సమితి నిర్వాహకులు ఆళ్ల ప్రవీణ్ ఆద్వర్యంలో జార్జిక్లబ్ వద్ద నున్న కలాం విగ్రహానికి విశాక రైతు సమాఖ్య అధ్యక్షుడు దాడి రత్నాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముందుగా ఆయన ఆవిష్కరించారు. భారత 11వ రాష్ట్ర పతిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. సామాన్య వ్యక్తిగా, మంచి వ్యక్తిత్వంతో జీవించారని అన్నారు. విద్యార్దులతో ముచ్చటిస్తూ మృతి చెందడం బాదాకరమన్నారు.

చిన్నతనంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న కలాం క్రమశిక్షణతో ఎదిగారని చెప్పారు. అబ్దుల్ కలాం సంస్థ రెండు నెలలుగా పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైఎన్ భద్రం జాజుల రమేష్, ఎ. కుమార్, మొల్లి రమణ, కనిశెట్టి సురేష్‌బాబు, కోన లక్ష్మణ పిల్లా అజయ్ మళ్ల లక్ష్మణ్, ఆడారి కుమార్, కర్రి భరత్ పెంటకోట కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆమ్‌ఆద్మీపార్టీ ఆద్వర్యంలో జార్జిక్లబ్ ఎదురుగా ఉన్న అబ్దుల్ కలాం విగ్రహం వద్ద, జయంతి వేడుకలు జరిగాయి. ఆపార్టీ నాయకులు కొణతాల హరినాధబాబు, మావూరి రవికుమార్ తదితరులు అంజలి ఘటించారు. అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్దానిక యువకులు పాల్గొని, అబ్దుల్ కలాంకు నివాళులు అర్పించారు.



***భీమునిపట్టణము మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారద సోమవారం భీమిలి గంటా కార్యాలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా ఓంకారం, స్వస్తిక్ మరియు శివలింగాకారములో దీపారాధన, మరియు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక మహిళా నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.***

## విద్యార్థులకు నగదు బహుమతులు



యానాం : సిటిజన్ బ్యాంక్ ఖాతాదారుల పిల్లలకు నగదు బహుమతులతో సత్కరించారు. సిటిజన్ బ్యాంక్ కార్యాలయంలో 29 మంది 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఖాతాదారుల పిల్లలను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు రూ. 10 వేలు చొప్పున పుదుచ్చేరి ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు సతీమణి ఉదయలక్ష్మి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ సిటిజన్ బ్యాంక్ ఖాతాదారుల సంక్షేమానికి యాజమాన్యం నగదు బహుమతులు ఇచ్చి నూతన ఒరవడికి నాందిపలికారన్నారు. ఈ విధానం ఇప్పటి వరకు ఏ బ్యాంకూ ఖాతాదారుల సంక్షేమానికి కృషి చేసిన సందర్భం లేదన్నారు. ఇదే విధానాన్ని యానాంలో ఉన్న బ్యాంకు యాజమాన్యాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ నిధులు బ్యాంకులలో జమ చేసినప్పటికీ బ్యాంకు యాజమాన్యం ఆ సంస్థల యొక్క మనుగడ కోసమే కృషి చేయడం జరుగుతుందన్నారు.

సిటిజన్ బ్యాంక్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డి.డి. ఎంవివిఎస్ ప్రసాద్, సిటిజన్ బ్యాంక్ యండీ, బ్యాంక్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## సాయికుల్వంత్ కాలేజీపై చర్యలు తీసుకోవాలి

అనకాపల్లి ... దసరా సెలవులకు వ్యతిరేకంగా కాలేజీ తెరిచి నిర్వహిస్తున్న సాయి కుల్వంత్ కాలేజీ నిర్వాహకుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేసారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్సి జి. తరుణ్ మాట్లాడుతూ సెలవురోజుల్లో కాలేజీని తెరవడం ఎంతవరకు సమంజసం అని నిలదీసారు. 12 నుండి 20 వరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని అన్నారు. అన్ని కాలేజీలు సెలవులను అమలు జరుపుతున్నా సాయికుల్వంత్ కాలేజీ యాజమాన్యం పట్టించుకోకపోవడం అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం తగదన్నారు. దీనివలన విద్యార్దులు ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం నిబందనలు అమలు చేయాలన్నారు. గతంలో ఇదే విదంగా జరిగిందన్నారు. పద్దతి మార్చుకోకపోతే కాలేజీ వద్ద ఆందోళనకు దిగవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, రూపేష్, సూర్య, హరీష్, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా, పాఠశాలను మూసివేయించారు. యాజమాన్యం తీరుకు నిరసనగా నినాదాలు చేసారు.



నూకాంబిక అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వివిధ రకాల పిండి వంటలతో మహా నైవేద్యం పెట్టిన పోతురాజు సిండికేట్ భక్తులు, ఇతర భక్తులు

### రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు యలమంచిలి విద్యార్థినులు

యలమంచిలి రూరల్ : రాష్ట్ర స్థాయి 7వ సబ్ జూనియర్స్ బాలికల హాకీ పోటీలకు యలమంచిలి విద్యార్థినులు ఏడుగురు ఎంపికైనట్టు వైహెచ్ఎ ప్రతినిధి తెలిపారు. 16 నుంచి రెండు రోజుల పాటు కర్నూలు జిల్లాలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఏపి రాష్ట్ర స్థాయి పోటీల్లో హాజరైన యలమంచిలి క్రీడాకారిణిల ఎల్.కృపా, ఎ.సాయి సంధ్య, ఎం.శిరీషా, ఎన్.చంద్రిక, కె.అనూష, కె.జ్యోత్స్నతనూజ, సిహెచ్.కుసుమలు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థినులను వైహెచ్ఎ ప్రతినిధులతో పాటు పట్టణంలోని సీనియర్ క్రీడాకారులు, నాయకులు అభినందించినట్లు తెలిపారు.

## చిన్నారులచే ఘనంగా సరస్వతీ పూజ

రావులపాలెం : చదువుల తల్లి సరస్వతీ మాత అని, పరాశక్తి తొలిగా ధరించిన ఐదు రూపాల్లో సరస్వతి ఒకటని, సరస్వతి మాతను ఆరాదిస్తే చదువులనే కాక సర్వ శక్తి సామర్ధ్యాలు తన భక్తులకు సంప్రాప్తిస్తుందని వేద పండితులు పెడసనగంటి సీతారామమూర్తి శర్మఅవధాని తెలిపారు. దేవీ నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలో సరస్వతీ మాతను చిన్నారులు అత్యంత భక్తి శ్రద్దలతో పూజించారు. అదేవిధంగా షిర్డి సాయి బాబా శతాబ్ది పుణ్యతిథి శ్రీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం మూలా నక్షత్రము సందర్భముగా విద్యా స్వరూపిణియైన సరస్వతి అమ్మవార్కి ఆలయ ప్రధాన అర్యకులు పాణంగిపల్లి జనార్ధన కేశవ మూర్తి బ్రహ్మత్వంలో విశేష కుంకుమ పూజలు, రెండు వందల మంది భక్తులు, విద్యార్ధులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నంతయూ ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అదేవిధంగా స్థానిక పార్కు చెరువు వద్ద గల ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయంలో, మార్కెట్ వద్ద గల అమ్మవారి ఆలయంలో, జగన్మోహినీ థియేటర్ ఎదురుగా మార్కండేయులు ఆఫీసు వద్ద గల అమ్మవారి మందిరంలో సరస్వతి దేవి అలంకారంలో పిల్లలచే కుంకుమ పూజలు నిర్వహించారు.

### అలరించిన నృత్యప్రదర్శన

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో విజయనగరంకు చెందిన నృత్యదర్శకుల బి.శ్రీనివాసరావు నేతృత్వంలో మహాగణపతి, ఒక పరి ఒక పరి, అలరులు కురియగ ఆడెనదే, కురియుగ, అష్టలక్ష్మీ స్తోత్రమ్, శివ పంచాష్టకం తదితర నృత్యాలను రజని, రేష్మ, మృదుల, కౌషిక బృందం గావించారు. విద్యార్ధులకు ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం నాగేశ్వరరావు, పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావులు అభినందించారు.

## బచ్చు గురుమూర్తి 118వ జన్మదిన వేడుకలు

పెద్దాపురంః పెద్దాపురం పట్టణ ప్రముఖులు, విద్యావేత్త గౌ. బచ్చు గురుమూర్తి 118వ జన్మదిన వేడుకలు విజయదశమి రోజున నిర్వహిస్తున్నట్లు బచ్చు ఫౌండేషన్ అకౌంటెంట్ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ప్రతీ సంవత్సరం విజయదశమి రోజున బచ్చు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బచ్చు గురుమూర్తి జన్మదినం జరపడం జరుగుచున్నదని, ఆరోజున పేద ప్రజలకు బియ్యం, కందిపప్పు, చింతపండు, పంచదార, దుప్పట్లు మొదలగు నిత్యావసర వస్తువులు బచ్చు ఫౌండేషన్ ద్వారా విజయదశమి రోజున బచ్చు రామ్మోహనరావు ధర్మపత్ని బచ్చు శ్రీదేవి, బచ్చు కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో పంపిణీ చేయబడునని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ - ట్రస్టుబోర్డ్ చైర్మన్ ఎ. కృష్ణ, ప్రెసిడెంట్ తాళ్లూరి ప్రసాద్, సెక్రటరీ పి.బి. సరోజ, ట్రెజరర్ పికెబిఎల్ రాజేశ్వరి పాల్గొనెదరని తెలిపారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలామ్

రావులపాలెం : భారత రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన మహొన్నత వ్యక్తి ఎబిజె అబ్దుల్ కలామ్ అని ఎమ్‌పిపి కోట చెల్లయ్య అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అబ్దుల్ కలామ్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా కోట చెల్లయ్య మాట్లాడుతూ భారత దేశం గర్వించ వ్యక్తి అబ్దుల్ కలామ్ అని తన జీవితకాలం విద్యార్థులకు పాటాలు చెప్పడంతోనే తృప్తి పొందారని, నేటి యువత అబ్దుల్ కలామ్ జీవిత చరిత్రను తప్పక చదివి ఆయన బాటలో నడిచి దేశానికి ఎనలేని ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే స్థానిక వైఎస్సార్‌సిపి నియోజక వర్గ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమంలో వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, ఎమ్‌పిడిఓ పి. జగదాంబ, ఎమ్ఈఓ బిహెచ్.వి.ఎస్.ఎస్. సాయిరామ్, పంచాయితీ విస్తరణాధికారి కె. వెంకటేశ్వరరావు, కాసా విద్యాసాగర్, సిద్దిరెడ్డి శ్రీనివాస్, గుర్రాల నాగభూషణం , వత్సవాయి కృష్ణంరాజు, మట్టాబాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఒక కానిస్టేబుల్ కొడుకు సీఎం కాలేడా?

## ధవళేశ్వరంలో పవన్ వ్యాఖ్యలు



***మొదటి పేజీ తరువాయి :***

సీఎం గనక తాను సీఎం కావాలన్న వారసత్వం నాకు లేదు. నా తండ్రి ఓ కానిస్టేబుల్ నుంచి పైకెదిగిన వ్యక్తి. చిన్న జీవితం నాది. మా తాత, నాన్న సీఎం అయ్యారు గనక నేనూ అవుతా అని లోకేశ్ అనుకున్నప్పుడు.. మా నాన్న సీఎం అయ్యారు గనక నేనూ అవుతా అని జగన్మోహన్ రెడ్డి అనుకున్నప్పుడు ఒక కానిస్టేబుల్‌గా జీవితం ప్రారంభించిన వ్యక్తి కొడుకు ఈ రాష్ట్రానికి ఎందుకు సీఎం కాలేడు. కచ్చితంగా అవుతాడు అని జనసేన అధినేత పవన్ వ్యాఖ్యానించారు. జనసైనికులతో ధవళేశ్వరం వంతెనపై భారీ కవాతు అనంతరం సోమవారం సాయంత్రం ధవళేశ్వరంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా అభిమానులు సీఎం.. సీఎం అంటూ నినదించడంతో స్పందించిన పవన్.. మీరు చేసే నినాదం సత్యమై తీరుతుంది అంటూ పైవిధంగా వ్యాఖ్యానించారు. ఈ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపైనా, వైఎస్ జగన్ తీరుపైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వారసత్వాలతో సీఎంలు కాలేరన్నారు. ఇది తనకు మూడో ఎన్నికలని.. ఆ అనుభవాన్ని తీసుకొని 2019 ఎన్నికలకు వెళ్తున్నట్టు పవన్ స్పష్టంచేశారు.

**జనసైనికులు.. దౌర్జన్యాన్ని చీల్చిచెండాడే కొదమ సింహాలు**

లక్షలాది మంది జనసైనికులు కారుమబ్బుల్లో పరుగెత్తే పిడుగులు.. అవినీతి వ్యవస్థని ముంచేసే ఉద్ధృత జలపాతాలు.. దౌర్జన్యాన్ని చీల్చిచెండాడే కొదమ సింహాలు నా జనసైనికులు. మిలటరీ సైనికులే తప్ప భారత ప్రజలు కవాతు చేయరు. సగటు రాజకీయ వ్యవస్థ కుళ్లిపోయి అవినీతితో నిండిపోయింది. నిరుద్యోగంతో రగిలిపోతున్న యువత జనసేన కవాతులో కలిసి వచ్చారు. అవినీతిని నిర్మూలించడానికి.. దోపిడీ వ్యవస్థ అంతమొందించడానికి వచ్చారు. సగటు ప్రజాస్వామ్య విభాగాలు, బ్యూరోక్రసీ, రాజకీయ వ్యవస్థ నిర్వీర్యమైపోతుంటే.. సామాన్యులు.. మధ్యతరగతి మేధావులు, ఆడపడుచుల నుంచి ఒక విప్లవం రావాలి. రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పాలి. వారిని నిలదీయాలి. దోపిడీని నిలువరించేందుకే ఈ కవాతు చేస్తున్నాం అన్నారు.

**2కోట్ల ఉద్యోగాలేవీ?**

ముఖ్యమంత్రి చంద్రబాబు స్వప్నించిన విజన్ 2020లో రెండు కోట్ల ఉద్యోగాలన్నారు.. అవేమయ్యాయి? దశాబ్దాలుగా యువతలో ఆవేశం రగిలి రగిలి ఈ రోజు జనసేన ఆవిర్భావానికి కారణమైంది. జనసేన బాధ్యతతో, క్రమశిక్షణతో నడిచే పార్టీ. నా సంస్కారాన్ని అనేకమంది రాజకీయ నాయకులు అర్థంచేసుకోవడంలేదు. నాది ప్రజల పక్షం. రాజకీయ వ్యవస్థను నడపాల్సిన పెద్దలే కాల్చి చంపేయండి.. ఉరితీయండి అని అధికార పక్షాన్ని, అధికార పక్షం ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల్ని సంతలో మాదిరిగా కొనే సంప్రదాయాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి. 2018లో తూ.గో జిల్లాలో ఉన్న ఈ సంఖ్యాబలం, ప్రేమ 2009లో నాకు లేదా? 2014లో లేదా?.. ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదంటే.. ఒక పోలీస్‌కానిస్టేబుల్ అవ్వాలన్నా శిక్షణ అవసరం. గెజిటెడ్ ఆఫీసర్ అవ్వాలన్నా ఎగ్జామ్ రాయాలి. అలాంటిది ఇన్నికోట్ల మంది ప్రజాజీవితాన్ని శాసించే ఒక రాజకీయ పార్టీని నడిపే వ్యక్తికి అనుభవం ఉండాలని నేను కోరుకుంటాను అని తెలిపారు.

**2014లో అందుకే బాబుకు మద్దతిచ్చాను**

2014 ఎన్నికల్లో అనుభవంతో కూడిన ఒక సీనియర్ నాయకుడు చంద్రబాబు రాష్ట్రంలో ఉన్నారు. ఆయనకు మద్దతిస్తే రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తారని నమ్మాను. ఏమూలకెళ్లినా సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. నా స్వప్రయోజనాల కోసం పార్టీ పెట్టలేదు. సామాజిక, దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం పెట్టాను. 2014లో ఓట్లు చీల్చి రాష్ట్ర పరిస్థితిని అస్తవ్యస్తం చేయడం ఇష్టంలేక దేశభక్తితో రాష్ట్రం కోసం నేను పోటీ చేయకుండా చంద్రబాబుకు మద్దతు ఇచ్చాను. ఒక్క రోజు పార్టీ జెండా మోస్తేనే పదవులు అడిగే సమాజం ఇది. సినిమాలే నా సర్వస్వంగా ఉండేది. సినిమాలు తీస్తే ఏడాదికి రూ.100 కోట్లు సంపాదించగలను. పోరాటం చేయగలిగే సత్తా ఉన్నందునే రాజకీయాల్లోకి వచ్చాను. నా వద్ద రూ.కోట్లు లేవు. దేశంపై ప్రేమ ఉంది. నా అన్నదమ్ములు, ఆడపడుచులపై ప్రేమ ఉంది. అందుకే ఏమీ ఆశించకుండా రాష్ట్రానికి మంచి పరిపాలన అందించాలని ఆనాడు చంద్రబాబుకు మద్దతిచ్చా. అమరావతిలో ఇన్నేళ్లలో నాకు ఓ పార్టీ భవనం నిర్మించేందుకే కుదరలేదు. నా భావజాలం నచ్చి ప్రజలు నాకు సహకరించారు. జనసేన పార్టీ ప్రజల్లోకి వెళ్లకూడదనీ.. జనసేన తెదేపా పల్లకీనే మోయాలనేదే చంద్రబాబు ఆలోచన. తెదేపాను మోయడం కోసం జనసేన పెట్టలేదు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనే ఆయనకు అండగా ఉన్నా. బలమైన వ్యవస్థ ఉండాలని కోరుకున్నా అని స్పష్టంచేశారు.

**సడన్‌గాఎందుకు మారతాం?**

హోదా విషయంలో ప్రభుత్వ తీరును విమర్శిస్తే.. నేను సడన్‌గా మారిపోయానంటున్నారు. సడన్‌గా ఎందుకు మారతాం? ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోలేదు. రాష్ట్రంలో మూలకెళ్లినా, ఎక్కడికెళ్లినా.. మౌలిక సదుపాయాల్లేవు.. పాలన కష్టమని నాకూ తెలుసు. కానీ రోడ్లు సరిగా లేవు. అనేక చోట్ల చదువుకొనేందుకు కాలేజీల్లేవు. యువతకు 2 కోట్ల ఉద్యోగాలని గతంలో చాలా సార్లు చెబుతూ వస్తున్నారు. విజన్ 2020లో చెప్పారు. ఇసుక దోపిడీ, ఇసుక మాఫియాలు ఏ మూలకెళ్లినా కనబడుతున్నాయి. జన్మభూమి కమిటీలా? దోపిడీ కమిటీలా? వ్యవస్థను నిర్వీర్యం చేసే కమిటీలా? అర్థంకావడం లేదు అని మండిపడ్డారు.

**ఆ విషయం అన్నయ్యక్కూడా తెలీదు**

నేను ఏమీ ఆశించకుండా తెదేపాకు అండగా ఉంటే.. నన్ను బూతులు తిట్టించారు. నా తల్లిని తిట్టించారు. పవన్‌ను నిరుత్సాహపరిచి భయపెట్టాలనుకున్నారు. రాజమండ్రి నుంచి చెబుతున్నా.. 14 ఏళ్ల వయస్సులో దేశానికి సేవ చేయడానికి నిర్ణయించుకున్నా. మా అన్నయ్యకు తెలీదు. అమ్మ, నాన్నకే తెలుసు. రాజకీయాలను అర్థంచేసుకొని వచ్చా. మాట్లాడితే సినిమా యాక్టర్..సినిమా యాక్టర్ అంటారు. నారా లోకేశ్‌కు ఏం తెలుసు? పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయని వ్యక్తిని పంచాయతీ రాజ్ మంత్రిగా చేశారు. లోకేశ్‌కు ఏం తెలుసు పంచాయతీరాజ్ గురించి? అంటూ తీవ్రస్థాయిలో పవన్ ధ్వజమెత్తారు. ఈ సభలో జనసేన నేత నాదెండ్ల మనోహర్, తదితర నేతలు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

---

## శబరిమల తీర్పుపై కేరళలో భారీ ఆందోళన..

### స్త్రీలను అడ్డుకుంటామని హెచ్చరిక

తిరువనంతపురం: ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శబరిమలలోకి మహిళల ప్రవేశాన్ని అడ్డుకుంటామంటూ అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. మహిళలు ఆలయంలోకి ప్రవేశించొచ్చంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ గత వారం ప్రారంభించిన భారీ ర్యాలీ కేరళ రాజధాని తిరువనంతపురానికి చేరుకుంది. ఇందులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నెలవారీ పూజల కోసం బుధవారం ఆలయాన్ని తెరవనున్న నేపథ్యంలో ఈ ఆందోళనని మరింత ఉధృతం చేశారు.

మహిళల్ని ఆలయంలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటామని ఆందోళనకారులు హెచ్చరిస్తున్నారు. ప్రవేశ ద్వారాల వద్ద నేలపై పడుకొని వారిని రానీయకుండా చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా పార్టీలతో పాటు ఇతర హిందూ సంఘాలు సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సుప్రీంకోర్టు తీర్పును అడ్డుకోబోమని గతంలోనే వెల్లడించింది. కాగా కొందరు మాత్రం మహిళల ఆలయ ప్రవేశాన్ని నిషేధిస్తూ కేరళ ప్రభుత్వం ఆర్డినెన్స్ తేవాలని డిమాండ్ చేస్తున్నారు.

పెద్ద సంఖ్యలో ప్రజలు ఆందోళనల్లో పాల్గొంటున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. యువ మోర్చా కార్యకర్తలు కొందరు కన్నూర్ జిల్లాలోని ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసానికి ర్యాలీగా వెళ్లారు. కొన్ని కిలోమీటర్ల ముందే పోలీసులు ఆందోళనకారులను అడ్డుకున్నారు.

బుధవారం ఆలయం తెరుస్తున్న నేపథ్యంలో ఆలయ నిర్వహణ చూసుకునే ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, ఆలయ ప్రధాన పూజారి, పండల రాజ కుటుంబం, అయ్యప్ప సేవా సంఘం మంగళవారం సమావేశమై ఏర్పాట్ల గురించి చర్చించనున్నట్లు తెలుస్తోంది. అయితే రాజకుటుంబ, ప్రధాన పూజారి సమావేశానికి వస్తారా లేదా అన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

---

## హనుమంత వాహనంపై కొలువైన కోనేటిరాయుడు



తిరుమల: కోనేటి రాయుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం ఉదయం శ్రీవారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పరిమళ భరిత పూలమాలలు, విశేష తిరువాణాభరణాలతో అలంకృతులైన స్వామి వారు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు వాహన సేవ ముందు కోలాటాలు, డప్పు నృత్యాలు, సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఆంజనేయునిపై ఆసీనులై విహరిస్తున్న స్వామివారిని దర్శించునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు పుష్ప పల్లకీపై ఉభయ దేవేరులతో మలయప్పస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

### *బ్యారేజీలపై బల ప్రదర్శనలా?: దేవినేని*

అమరావతి: తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజీ సమీపంలో పవన్ నిర్వహించిన కవాతు, భారీ బహిరంగ సభపై మంత్రులు దేవినేని ఉమామహేశ్వ రరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. అభివృద్ధికి సహకరించాల్సిన విపక్షాలు ఆటంకాలు పెట్టడం తగదని హితవు పలికారు. రాజకీయ పార్టీలు విజ్ఞతతో వ్యవహరించాలని, బ్యారేజీల మీద బలప్రదర్శనలు తగదని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సందుల్లో సభలు పెట్టి జనం ఎక్కువగా వచ్చినట్టు చూపుతున్నారని విమర్శించారు.

---

## జనసేన కవాతుపై స్పందించిన పాయకరావు పేట టిడిపి ఎమ్మెల్యే అనిత

- **ఎమ్మెల్యే అనిత కామెంట్స్**
- **పవన్ కు నేను వీరాభిమానిని**

ఉత్తరాంధ్ర మీద అభిమానం చూపించే పవన్ కళ్యాణ్ తిత్లీతుఫాను ఎఫెక్ట్ తో అతలాకుతలమైన శ్రీకాకుళం జిల్లాకు వెళ్ళకపోవడంతో నేను బాధపడుతున్నా పవన్ అనేకమార్లు ఉత్తరాంధ్ర అభివృద్ధిపై మాట్లాడారు... కవాతు పోస్టుపోన్ చేసుకొని శ్రీకాకుళం వెళ్ళొచ్చుగా కవాతు ముఖ్య ఉద్దేశ్యం ఏంటో తెలియకుండా నే పవన్ కవాతు చేపట్ట డం హాస్యాస్పదం కవాతు కు కోట్లు ఖర్చు పెట్టిన పవన్ సగం డబ్బులు శ్రీకాకుళంకు కేటాయిస్తే ప్రజా నాయకుడు అయ్యేవారు ప్రక్రుతి వైపరీత్యాలను ఆపలేం...ముఖ్యమంత్రి ముందుగా అక్కడి అధికారులను అప్రమత్తం చేయడం వలన భారీ నష్టం తప్పింది ప్రతిఒక్కరిని ప్రశ్నిస్తానన్న పవన్ శ్రీకాకుళం వెళ్ళకపోవడంతో ప్రజలు ప్రశ్నిస్తే ఏమవుతారు దవలేశ్వరం కెపాసిటీ ఎంతో అందరికీ తెలుసు...లక్షల్లో వచ్చారని చెప్పుకోవడం మీ విగ్నతకే వదిలేస్తున్నా

నాలుగు నెలల క్రితం అఖిల్ కార్ డ్రైవింగ్ కోసం నా దగ్గర ఉద్యోగంలో చేరాడు మంత్రి యనమల నకిలీ లెటర్ ప్యాడ్ ఉపయోగించి కళా వెంకట్రావు వద్ద విద్యుత్ శాఖలో ఉద్యోగానికి రికమండ్ చేశాడని నాకు తెలియదు యనమల పెషీ ద్వారా అఖిల్ నిర్వాకం తెలిసింది నకిలీ లెటర్ ప్యాడ్ స్రుష్టించి జాబ్ సిఫార్సు చేయడం కరెక్ట్ కాదు కార్ డ్రైవర్ నిర్వాకంతో షాక్ కు గురయ్యా నా పర్మిషన్ లేకుండా మెయిల్ ఐడి క్రియేట్ చేసినట్లు, పిఏ అని చాలామంది వద్ద చెప్పినట్లు తెలిసింది

---

## సరస్వతీ నమస్తుభ్యం..




పెందుర్తిః చదువుల తల్లి సరస్వతి దేవి. సకల విద్యలకు అధిదేవత సరస్వతీ మాతయని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి పేర్కొన్నారు. విశాఖ శ్రీ శారదా పీఠ ప్రాంగణంలో అమ్మవారిని శరన్నవరాత్రుల సందర్భంగా మూలా నక్షత్రం, సప్తమి తిధిన సరస్వతీ దేవిగా అలంకరించి విశేష అలంకరణతో అర్చించారు. పీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా మాత మహిమాన్వితురాలని, ఇక్కడ అక్షరాభ్యాసం గావించి, సరస్వతీ పూజలు నిర్వహించే విద్యార్థినీ విద్యార్థులు మంచి విద్యావంతులుగానే గాకుండా ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు కూడా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. స్వామి వారు అమ్మవారికి ఏకాదశ హారతులు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

---

## భాజపాను ఓడించాలి : శత్రుఘ్న సిన్హా

### హెచ్‌ఏఎల్‌ను ఎందుకు భాగస్వామి చేయలేదు?

### శత్రుఘ్న సిన్హా విమర్శలు



ముజఫర్‌నగర్ (ఉత్తర్‌ప్రదేశ్): భారత ప్రభుత్వ ప్రతిపాదనల మేరకే రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంలో రిలయన్స్ డిఫెన్స్‌ను ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్ సంస్థ భాగస్వామి చేసుకుందని ఫ్రాన్స్ మీడియా పేర్కొన్న విషయాన్ని గుర్తుచేస్తూ భాజపా అసంతృప్త నేత, ఎంపీ శత్రుఘ్న సిన్హా విమర్శలు చేశారు. అలాగే, ప్రతిపక్ష పార్టీలన్నీ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సొంత పార్టీపైనే తీవ్ర విమర్శలు చేస్తూ ఇరుకున పెడుతున్న ఆయన.. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొని రఫేల్ వివాదంపై మాట్లాడి మరోసారి కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భారత ప్రభుత్వ ఇష్ట ప్రకారమే రిలయన్స్‌ను డసో.. తమ స్థానిక భాగస్వామిగా ఎంచుకుందని ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు ఫ్రాన్స్‌వో హోలన్ చెప్పినట్లు ఆ దేశ మీడియా ఇటీవల పేర్కొంది. యుద్ధ విమానాలను తయారు చేయడంలో చాలా అనుభవం ఉన్న హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) వంటి దేశీయ సంస్థను పక్కకు పెట్టి, డిఫెన్స్‌లో కొత్తదైన సంస్థను ఇందులో ఎందుకు భాగస్వామిని చేశారు? అని ఆయన ప్రశ్నించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను ఓడించాలని శత్రుఘ్న సిన్హా ప్రతిపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల నేతలంతా ఏకమై భాజపాను ఓడించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. భాజపాపై ఆయన తరుచూ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం విషయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో శత్రుఘ్న సిన్హా కూడా ఈ వివాదంపై ఆరోపణలు చేశారు. కాగా, ఈ ఒప్పందంలో హెచ్‌ఏఎల్‌ను భాగస్వామి చేసుకోకపోవడంతో రఫేల్ యుద్ధ విమానాల సాంకేతికతను అందిపుచ్చు కోలేకపోయామని, వేలాది మంది భారత టెక్నీషియన్లకు ఉద్యోగాలు రాకుండా పోయాయని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ఈ ఒప్పందం విషయంలో ప్రధాని మోదీపై విచారణ జరిపించాలని ఇటీవలే ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

---

## మోదీ వాళ్లను మాత్రమే భాయ్ అంటారు

### ఎన్నికల ప్రచార సభలో ధ్వజమెత్తిన రాహుల్‌గాంధీ

దతియా: ప్రధాని నరేంద్రమోదీ హృదయంలో అణగారిన, మహిళలకు చోటు లేదని కేవలం బడా పారిశ్రామికవేత్తలకు మాత్రమే ఉంటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ విమర్శల దాడికి దిగారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని దతియా ప్రాంతంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మోదీ హృదయంలో అణగారిన, మహిళలకు స్థానం లేదు. కేవలం పారిశ్రామికవేత్తలు మాత్రమే ఆయన మనసులో స్థానం ఉంటుంది. మెహుల్ భాయ్, నీరవ్ భాయ్, అనిల్ భాయ్, లలిత్ భాయ్ వంటి వాళ్లను మాత్రమే ఆయన భాయ్ అని సంబోధిస్తారు. రైతులను, కార్మికులను ఎన్నడూ భాయ్ అని సంబోధించరు. పేద ప్రజలను ఆయన భాయ్ అని పిలవడం మీరెప్పుడైనా విన్నారా? వినరు. సూట్ బూటు లేకపోతే.. ఆయన భాయ్ అని పిలవరు అని రాహుల్ ధ్వజమెత్తారు. ఆడపిల్లలను సంరక్షణ కోసం బేటి బచావో-బేటి పడావో అని మంచి నినాదాన్ని మోదీ తీసుకొచ్చారు. ఆ నినాదం మాకు బాగా నచ్చింది. కానీ ఓ భాజపా ఎమ్మెల్యే కొందరిపై అత్యాచారం చేశాడు. ఆయనకు ఓ సీఎం అండగా నిలిచాడు. సదరు ఎమ్మెల్యేను ప్రధాని పార్టీ నుంచి తప్పించలేదు. అంతేకాదు.. దీనిపై ఎప్పుడూ మాట్లాడలేదు. ఆడపిల్లలను బాగా చదివించండి.. భాజపా ఎమ్మెల్యేల బారి నుంచి వారిని రక్షించండని అనేది అసలు నినాదం అని రాహుల్ మండిపడ్డారు.

మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే నెల 28న జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్వాలియర్ ప్రాంతానికి చేరుకున్న ఆయన ప్రఖ్యాత మా పీతాంబర పీఠాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్ని నిర్వహించారు.

దాదాపు అరగంట పాటు ఆయన ఆలయంలోనే గడిపారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్‌నాథ్‌తో పాటు పార్టీ నేతలు జ్యోతిరాదిత్య సింధియా, ఇతరులు రాహుల్ వెంట ఉన్నారు.

---

## ముంబయి కోసం ముగ్గురు




ముంబయి: టీమిండియా ఆటగాళ్లు రోహిత్ శర్మ, అజింక్య రహానె, పృథ్వీషా ముంబయి తరపున విజయ్ హజరే ట్రోఫీ ఆడతారని తెలుస్తోంది. సెమీస్ మ్యాచులో ఈ త్రయం బరిలోకి దిగనుందని తెలుస్తోంది. రోహిత్ శర్మ ఇప్పటికే క్వార్టర్ ఫైనల్ ఆడాడు. వెస్టిండీస్ సిరీస్‌కు ఎంపికవ్వడంతో రహానె, షా ఇప్పటి వరకు విజయ్ హజారేలో ఆడలేకపోయారు. ఈ ముగ్గురూ ఆడితే సెమీస్‌లో ముంబయికి ఇక తిరుగులేనట్టే.

సీనియర్ ఆటగాళ్లు రోహిత్, రహానె, యువ సంచలనం షా విజయ్ హజారే సెమీస్‌కు అందుబాటులో ఉంటారని ముంబయి చీఫ్ సెలక్టర్, టీమిండియా మాజీ బౌలర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. ముంబయి క్వార్టర్ ఫైనల్లో బిహార్‌ను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి సెమీస్‌లోకి అడుగుపెట్టింది. టోర్నీలో రెండు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు అక్టోబర్ 17, 18న జరగనున్నాయి. సెమీస్‌లో ముంబయి ఎవరితో తలపడనుందో మిగిలిన క్వార్టర్ ఫైనల్స్ తర్వాత తెలుస్తుంది. కాగా 21 నుంచి వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ ఆరంభం కానుంది.

## ఎంవీపీ కాలనీలో పద్మజ సుజుకి నూతన షోరూం ప్రారంభం



విశాఖ సిటీః ద్విచక్ర వాహనాల తయారీలో ప్రపంచ అగ్రగామి అయిన జపాన్ సుజుకి మోటార్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ప్రై. లిమిటెడ్ వారి ఆథరైజ్డ్ డీలర్ పద్మజ సుజుకి యాజమాన్యం ఎంవిపి కాలనీ, సెక్టార్ 1 వద్ద తన నూతన షోరూంను ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్ సోమవారం మాట్లాడుతూ వర్క్‌షాప్‌ను సుజుకి మోటార్ సైకిల్ జోనల్ హెడ్ సర్వీస్ కె.వి. కృష్ణ కుమార్ ప్రారంభించారు.

మొదటి వాహన డెలివరీని సుజుకి మోటార్ సైకిల్ జోనల్ హెడ్ సేల్స్ కెఎన్‌వివిఎస్ సురేష్ అందించారు. పద్మజ సుజుకి సేవలను నగర వాసులకు మరింత అందుబాటులోకి తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో కాలనీలో నూతన షోరూంని ప్రారంభించామని, ఇక్కడ సుజుకి అన్ని రకాల స్కూటర్లు మరియు మోటార్ సైకిల్స్ లభిస్తాయని, స్నేహపూర్వక వాతావరణంలో వినియోగదారులకు అత్యుత్తమ సేల్స్ అత్యాధునిక సర్వీస్ మరియు జెన్యూన్ స్పేర్స్, అత్యాధునిక సర్వీస్ మరియు జెన్యూన్ స్పేర్స్ లభిస్తాయని తెలిపారు. పాత 2 వీలర్ల ఎక్స్ఛేంజ్ సౌకర్యం మరియు కస్టమర్లకు ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఇటీవల విడుదల అయిన బర్గ్‌మాన్ బైక్‌కు కస్టమర్ల నుండి అపూర్వ స్పందన వస్తోందని తెలిపారు.

ప్రారంభోత్సవం సందర్భంగా పలు ఆఫర్లను పద్మజ సుజుకి ప్రవేశపెట్టారు. ప్రతి సుజుకి ఏక్సిస్ కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్‌ను అందిస్తున్నారు. స్క్రాచ్ కార్డ్ ద్వారా కస్టమర్లకు రూ. 5000 విలువగల 4 సంవత్సరముల అదనపు ఇన్సూరెన్స్ లేదా రూ. 3,000 విలువ గల ఏక్ససరీలు లేదా రూ. 1,500 వరకు ఉచిత ఇన్సూరెన్స్, ఎక్స్ఛేంజి బోనస్ రూ. 3,000 కార్పొరేట్ బోనస్ రూ. 3,000లను కూడా అందిస్తున్నారు. స్పాట్ ఎక్స్ఛేంజ్‌స స్పాట్ ఫైనాన్స్ డెలివరీతో పలు ఆకర్షణీయమైన బహుమతులను కస్టమర్లు ఉచితంగా పొందవచ్చును.

ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్, పద్మజ సుజుకి జనరల్ మేనేజర్ ప్రసాద్, సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# సెల్‌పాయింట్‌లో ఆఫర్లే ఆఫర్లు!!

### సరికొత్త మోడళ్లు, ప్రత్యేక ఆఫర్లతో షోరూం కళకళ

### 19వ వార్షికోత్సం సందర్భంగా ఆఫర్ల పండగ

### సెల్ పాయింట్ అధినేతలు మోహన్ ప్రసాద్ పాండే, బాలాజీ ప్రసాద్ పాండే





విశాఖ సిటీః నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రముఖ సెల్ ఫోన్ల విక్రయాల సంస్థ అయిన సెల్ పాయింట్ సంస్థ అన్ని బ్రాంచీలలో దసరా పండగను పురస్కరించుకుని వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లను అందజేస్తున్నట్లు సెల్ పాయింట్ సంస్థల అధినేతలు మోహన్ ప్రసాద్ పాండే, బాలాజీ ప్రసాద్ పాండే తెలియజేశారు. దసరా ప్రత్యేక ఆఫర్లను పురస్కరించుకుని వీరు మాట్లాడుతూ సామ్‌సంగ్, సోని, నోకియా, ఎల్‌జీ, మోటో, జియోనీ, ఐఫోన్, వివో, ఒప్పో, ఎంఐ తదితర కంపెనీల సెల్‌ఫోన్లపై భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తున్నట్లు సెల్ పాయింట్ అధినేతలు మోహన్ ప్రసాద్ పాండే, బాలాజీ ప్రసాద్ పాండే పేర్కొన్నారు. ఇందుకు వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో తమకు 90 శాఖలున్నాయని, వాటన్నింటి ద్వారా కొన్ని కోట్ల విలువైన బహుమతులు వినియోగదారులకు అందించడం జరుగుతున్నదని వారు తెలిపారు. బజాజ్ ఫిన్‌సర్వ్, హెూమ్‌క్రెడిట్, కేపిటల్ ఫస్ట్ ద్వారా నెలవారీ సులభ వాయిదా పద్ధతులు, జీరో పర్సంట్ డౌన్‌పేమెంట్ అవకాశం ఉందన్నారు. ఇంతేకాక బంపర్ డ్రా కింద 100 మంది వినియోగదారులు బహుమతులు గెలుచుకోవాచ్చునని యండీ మోహన్ ప్రసాద్ తెలిపారు. ఇంతేకాక లక్కీ డ్రాలో అనేక బహుమతులుతో పాటు గృహెూపకరణాలు కూడా గెలుచుకోవచ్చునని తెలిపారు. కొన్ని సెల్ ఫోన్ల కొనుగోలుపై క్యాష్ బ్యాక్ ఆఫర్లు, బ్లూ టూత్ స్పీకర్‌లు కూడా ప్రకటించినట్లు తెలిపారు. కొన్ని నోకియా ఫోన్ల కొనుగోలుపై ట్రాలీ బ్యాగ్‌ను ఉచితంగా అందజేయను న్నట్లు తెలిపారు. వినియోగదారులు కొన్ని ఫోన్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే దానికన్నా తక్కువ ధరకే తమ వద్ద లభించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగ దారులంతా సద్వినియోగం చేసుకోవాలని సెల్ పాయింట్ అధినేతలు మోహన్ ప్రసాద్ పాండే, బాలాజీ ప్రసాద్ పాండే తెలియజేశారు.



## అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ముందుకు సాగుతూ..

### 286వ రోజు ప్రారంభమైన ప్రజాసంకల్పయాత్ర



గజపతినగరం (విజయనగరం జిల్లా) : ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 286వ రోజు సోమవారం ఉదయం ఎస్. బూర్జవలస శివారు నుంచి ప్రారంభమైంది. ఆయన వెంట నడిచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జననేత పాదయాత్ర సాగిస్తున్నారు.

అడుగడునా సమస్యలు తెలుసుకుంటూ వైఎస్ జగన్ ముందుకు కదులుతున్నారు. వైఎస్ జగన్ రాకతో పాదయాత్ర సాగుతున్న మార్గంలో పండుగ వాతావరణం నెలకొంది. చౌదంతి వలస మీదుగా బొబ్బిలి నియోజకవర్గంలోని బాడంగి మండలం పింద్రంగి వలస, డొంకిన వలస, పెద్దపల్లి క్రాస్ మీదుగా లక్ష్మీపురం క్రాస్ వరకు ఈ రోజు పాదయాత్ర సాగనుంది.

## పరిహారం పంపిణీలో వివక్ష చూపకండి

యంపి. రామ్మోహన్ నాయుడు



సరుబుజ్జిలి: తిత్లీ తుపాను కారణంగా వంశధార నది వరదల కారణంగా నష్ట పోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం పెద్ద సవలాపురం, వీరమల్లిపేట, సింధువాడ, మూలసవలాపురం, తురకపేట, ఇసుకలపాలెం, సుబ్బపేట, పెద్దమాలపేట, ఎరగాం, చిన్న కాగితాపల్లి, టెలికిపెంట, పాతపాడు, పర్వతాలపేట, అగ్రహారం, శాస్త్రిలపేట, కేజేపేట గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. ముంపునకు గురైన వ్యవసాయ పంటలను పరిశీలించారు. వరద బాధితులందరికీ ముందుగా నిత్యావసర వస్తువులను అందజేస్తున్నామని తెలిపారు. పంట నష్టాల్లో తేడాలు లేకుండా పూర్తి స్థాయిలో గుర్తించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. గ్రామాల్లో కూలిపోయిన ఇళ్లు, పశువుల శాలలకు నష్ట పరిహారం అందజేస్తామని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వరద బాధిత గ్రామాల్లో నష్టాల జాబితాను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా కార్యకర్తలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## ఆ లాకర్లలో ఏమి దాచారో చెప్పాలి : అంబటి

విజయవాడ : సీఎం రమేశ్ ఇంటిపై ఐటీ సోదాలు జరిగితే అధికార టీడీపీకి భయమెందుకని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఐటీ దాడులను ప్రేరేపిత దాడులుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రమేశ్ చంద్రబాబు నంబర్‌వన్ బినామీ అని ఆరోపించారు. వైఎస్ జగన్‌ను విమర్శించే నైతిక హక్కు రమేశ్‌కు లేదన్నారు. సీఎం రమేశ్ మీసం మెలేస్తే ఐటీ అధికారులు తొడలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. రిత్విక్ సంస్థ ఎప్పుడైనా భారీ కాంట్రాక్టు చేసిందా అని ప్రశ్నించారు. ఆ సంస్థవన్నీ సబ్ కాంట్రాక్టులేనని, అవన్నీ బెదిరించి తీసుకున్నవేనని ఆరోపించారు. ఆయన జీవిత భాగస్వామికి, ఉంటేనే తెరుచుకునే లాకర్లు ఉండటమేంటని ప్రశ్నించారు.

ఆ లాకర్లలో ఏమి దాచారో చెప్పాలన్నారు. సీఎం రమేశ్ ఓ గజదొంగ, బినామీ, బ్రోకర్ కాబట్టే అలాంటి లాకర్లు ఇంట్లో పెట్టుకున్నారని విమర్శించారు. ఇవన్నీ చేస్తూ మీసం మెలేస్తున్నారని.. పచ్చకాలం అంటే ఇదేనని ఎద్దేవా చేశారు. బీజేపీ, టీడీపీ నాలుగేళ్లుగా చెట్టాపట్టాలేసుకొని తిరిగారు, తేడా ఎక్కడ వచ్చిందో విడిపోయారని విమర్శించారు. సీఎం రమేశ్ సారా కాంట్రాక్టర్ దశ నుంచి ఎంపీ స్థాయికి రావడానికి గెస్ట్ హౌజ్ రాజకీ యాలే కారణ మని ఆరోపిం చారు. పచ్చ కాలం ఎక్కువ కాలం ఉండదని, ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని అంబటి పేర్కొన్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## చిత్ర పరిశ్రమకు విశాఖ అనుకూలం

### ఇక్కడ తీసిన సినిమాలు హిట్ అవుతున్నాయి

### ఎందరో ఉత్తమ కళాకారులనందించింది విశాఖ

### పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు గణబాబు



విశాఖ సిటీః చిత్రరంగానికి విశాఖ నగరం అన్ని విధాలా అనుకూలమైనదని విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు పిజివిఆర్ నాయుడు (గణబాబు) అన్నారు. సోమవారం మర్రిపాలెం, కరాసలో ఆకృతి క్రియేషన్స్ సినిమా బ్యానర్ సంస్థను గణబాబు, ఎంవివి సినిమా నిర్మాత ఎంవివి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే నగరం నుండి స్థానిక కళాకారులతో తీసిన కేరాఫ్ కంచరపాలెం చిత్రం ఎంతో విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. ఇదే ప్రాంతంలో నటీనటులకు శిక్షణ ఇచ్చి వారికి ఈ సంస్థ ద్వారా మంచి అవకాశాలు కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. మరో గౌరవ అతిథి ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ సినీ రంగానికి సంబంధించిన ఎటువంటి సహాయ సహకారాలు అయినా తాను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శ్రీనుబాబు, డివిఆర్ రెడ్డి, సన్ మీడియా గంటా స్వామి, రవి కుమార్ దత్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం



విశాఖపట్నం : విశాఖ పట్నం పోర్టు ట్రస్టు ఆధ్వర్యంలో హిందీభాషా దినోత్సవ ముగింపు వేడుకలు అత్యంత అర్భాటంగా నిర్వహించారు. 15-09-18 నుంచి 13-10-18 వరకూ నెల రోజుల పాటు హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా నెల రోజు పాటు పోర్టు లోని వివిధ విభాగాల ఉద్యోగులకు హిందీ భాషా పరిజ్ఞానం పెంపొందించుకునేలా పలు కార్యక్రామలను నిర్వహించారు. వక్తృ త్వ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు వివిధ విభాగాల్లో చిన్న చిన్న హిందీ స్కిట్‌లను ప్రదర్శించారు. ముంగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పోర్టు డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ మనసు లగ్నం చేస్తే హిందీ భాషను సులువుగా నేర్చుకోవచ్చని వెల్లడించారు. విశాఖ పోర్టులో హిందీ మాట్లాడగలిగి రాయగలిగే మంచి నిపుణులు ఉన్నారని ప్రతినెల హిందీ మాగజైన్ ను నిర్వహించవచ్చని ఆయన సూచించారు. హిందీ విభాగం అధికారులు హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంపై ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పోర్టు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com